
విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
EPAPER.MANAVAARTHA.NET
MANA VAARTHA
Telangana | సంపుటి: 1, సంచిక: 156 | volume: 1, Issue: 156 | శనివారం 03 జనవరి 2026 పేజీలు : 8 వెల : 3.00

## మార్చి 31లోగా మూసీ పునరుజ్జీవ పనులు ప్రారంభం



**హైదరాబాద్**: మార్చి 31లోగా అంచనాలు సిద్ధం చేసి, టెండర్లు పిలిచి మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు అభివృద్ధి పనులు ప్రారంభించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ మహానగర అభివృద్ధికి మూసీ నది పునరుజ్జీవం అత్యంత కీలకమని స్పష్టం చేశారు. శాసనసభలో మూసీ పునరుజ్జీవంపై ప్రశ్నోత్తరాల సందర్భంగా ఆయన కలుగజేసుకొని, రివర్‌ఫ్రంట్ డెవలప్మెంట్‌కు సంబంధించిన విస్తృత లక్ష్యాలు, ఉద్దేశాలను సభ్యులకు వివరించారు.నిఅభివృద్ధి చెందిన నగరాలను అధ్యయనం చేసిన అనంతరం, మూసీలో శుద్ధమైన నీరు నిరంతరం ప్రవహించేలా సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా నదీ పరివాహక ప్రాంతాల్లోనే మానవ నాగరికత అభివృద్ధి చెందిందని గుర్తు చేశారు. హైదరాబాద్ విషయంలో నిజాం పాలనలోనే మూసీ తీరం వెంబడి గొప్ప అభివృద్ధి జరిగిందని, 1908 వరదల అనంతరం శాశ్వత పరిష్కారంగా ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ ప్రాజెక్టులు నిర్మించారని పేర్కొన్నారు.నిమూసీ నది కాలుష్యం వల్ల పరివాహక ప్రాంతాల్లో పర్యావరణం, ప్రజల ఆరోగ్యం తీవ్రంగా ప్రభావితమవుతోందని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. పరిశ్రమల మలినాలు, ఘన వ్యర్థాల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు తీసుకుంటున్నామని, ఇందుకోసం కన్సల్టెన్సీలను నియమించి డీపీఆర్ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. గోదావరి జలాలను తరలించి మూసీ సమస్యకు దీర్ఘకాలిక పరిష్కారం చూపాలన్న ఆలోచనతో ప్రభుత్వం ముందుకు వెళ్తోందన్నారు. మొత్తం 20 టీఎంసీలలో 15 టీఎంసీలను తాగునీటి అవసరాలకు, 5 టీఎంసీలను మూసీలో శుద్ధమైన నీరు ప్రవహించేందుకు వినియోగించనున్నట్లు వివరించారు.నిఈ ప్రాజెక్టుకు ఆసియా అభివృద్ధి బ్యాంకు నాలుగు వేల కోట్ల రూపాయల రుణానికి అంగీకరించిందని, కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా అవసరమైన అనుమతులు లభించాయని ముఖ్యమంత్రి తెలిపారు. గండిపేట నుంచి గౌరెల్లి వరకు 55 కిలోమీటర్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం కూడా ప్రణాళికలో ఉందన్నారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో పేదలకు మెరుగైన నివాసాలు, మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు, ఓల్డ్ సిటీ సహా నగరంలోని అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. డీపీఆర్ సిద్ధమైన తర్వాత శాసనసభ ముందు ఉంచి, ప్రజాప్రతినిధులు, నిపుణుల సూచనలతో ముందుకు వెళ్తామని, హైదరాబాద్‌ను పర్యావరణ అనుకూలంగా, ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి వెల్లడించారు.

## నటరాజ స్వామి ఆలయంలో ఘనంగా వార్షిక రథయాత్ర



**హైదరాబాద్**:తమిళనాడు రాష్ట్రం కడలూరు జిల్లాలోని చిదంబరం శ్రీ నటరాజ స్వామి ఆలయంలో వార్షిక రథయాత్ర ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామునే వేలాదిమంది భక్తులు ఆలయ ప్రాంగణానికి తరలివచ్చి స్వామివారి దర్శనం చేసుకున్నారు. భక్తుల గోవింద నామస్మరణలు, వేద మంత్రోచ్ఛారణల మధ్య స్వామివారి రథం ఊరేగింపుగా ముందుకు సాగింది.నిరథాన్ని లాగేందుకు భక్తులు పోటీపడుతూ అపార ఉత్సాహం కనబరిచారు. మేళతాళాలు, నాదస్వరాల నాదం, శివతాండవ నృత్యాలతో ఆలయ పరిసరాలు భక్తి రసంతో నిండిపోయాయి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.నిఈ రథయాత్ర సందర్భంగా ఆలయ పరిసరాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించగా, భక్తులకు అన్నదాన కార్యక్రమం కూడా ఏర్పాటు చేశారు. భారీగా తరలివచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ యాజమాన్యం, జిల్లా అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. భక్తుల విశేష పాల్గొనడంతో ఈ ఏడాది నటరాజ స్వామి వార్షిక రథయాత్ర మరింత ఘనంగా నిలిచింది.

## మరోసారి బహిరంగంగా కనిపించిన
# కిమ్ కుమార్తె





**ప్యాంగ్యాంగ్** :ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ కుమార్తె కిమ్ జు యే మరోసారి బహిరంగంగా కనిపించారు. గత మూడేళ్లుగా తండ్రితో కలిసి కీలక ప్రభుత్వ కార్యక్రమాలు, స్మారక వేడుకల్లో పాల్గొంటూ ఆమె దేశీయంగానే కాకుండా అంతర్జాతీయ మీడియా దృష్టిని కూడా ఆకర్షిస్తున్నారు. ఇటీవలి కాలంలో జు యేకు దేశంలో ప్రాధాన్యత పెరుగుతున్నట్టు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.నినూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కిమ్ జు యే తన తల్లిదండ్రులతో కలిసి దేశ మాజీ నాయకుల స్మారక ప్రదేశమైన కుమ్‌సుసన్ స్మారకాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఉత్తర కొరియా మాజీ నేతలకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి పలువురు సీనియర్ అధికారులు హాజరుకావడం విశేషం. దీనికి సంబంధించిన చిత్రాలు, దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా చక్కర్లు కొడుతున్నాయి.నికిమ్ జోంగ్ ఉన్‌కు 2009లో రి సోల్ జుతో వివాహం కాగా, వీరికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. అయితే, వారిలో కిమ్ జు యే గురించి మాత్రమే అధికారికంగా బయట ప్రపంచానికి తెలిసింది. 2022లో తొలిసారి ఆమెను తండ్రి ప్రపంచానికి పరిచయం చేశారు. అప్పటి నుంచి పలు అధికారిక కార్యక్రమాల్లో ఆమె తరచుగా కనిపిస్తున్నారు. గత ఏడాది చైనా పర్యటనలో కూడా ఆమె పాల్గొనడం, అంతర్జాతీయ స్థాయి కార్యక్రమాల్లో కనిపించడం వల్ల, ఉత్తర కొరియా భవిష్యత్తు రాజకీయాల్లో ఆమెకు కీలక పాత్ర ఉండవచ్చన్న ఊహాగానాలు మరింత బలపడుతున్నాయి.

## 52.82 లక్షల ఇళ్లకు ఉచిత విద్యుత్

– డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క...

హైదరాబాద్ , జనవరి 2 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గృహ జ్యోతి పథకం



ద్వారా రాష్ట్రంలోని కోట్లాది కుటుంబాలకు భారీ ఊరట లభిస్తోందని డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. ఈ పథకం కింద ప్రస్తుతం 52.82 లక్షల కుటుంబాలు ప్రతి నెలా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పొందుతున్నాయని ఆయన శాసనమండలిలో వివరించారు. పేదలు, మధ్యతరగతి కుటుంబాలపై విద్యుత్ బిల్లుల భారం తగ్గించాలనే లక్ష్యంతో ఈ పథకాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందన్నారు. ఈ పథకం అమలులో భాగంగా లబ్ధిదారుల తరఫున రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు విద్యుత్ పంపిణీ సంస్థలకు రూ. 3,593.17 కోట్లను చెల్లించినట్లు భట్టి విక్రమార్క తెలిపారు. దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ పరిధిలో 25,35,560 కుటుంబాలు, ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ పరిధిలో 27,46,938 కుటుంబాలు గృహ జ్యోతి పథకం ద్వారా ఉచిత విద్యుత్ లబ్ధిని పొందుతున్నాయని వివరించారు. ఈ సంఖ్య రోజురోజుకూ పెరుగుతోందని, మరింత మంది అర్హులైన కుటుంబాలకు పథకం చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.నిగృహ జ్యోతి పథకం వల్ల గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణాల్లోనూ పేద ప్రజలకు పెద్ద ఎత్తున ప్రయోజనం చేకూరుతోందన్నారు. ముఖ్యంగా కూలీలు, రైతులు, చిన్న ఉద్యోగులు, వృద్ధులు విద్యుత్ బిల్లుల భారం లేకుండా నిశ్చింతగా జీవించగలుగుతున్నారని చెప్పారు. విద్యుత్ వినియోగం నెలకు 200 యూనిట్లలోపు ఉన్న కుటుంబాలకు పూర్తిగా ఉచితంగా విద్యుత్ అందుతుందని, అయితే ఈ పరిమితిని దాటితే మొత్తం బిల్లు చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. దీంతో ప్రజలు విద్యుత్ వినియోగంలో మితవ్యయం పాటించేలా ప్రోత్సాహం లభిస్తోందన్నారు.ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ పథకం సామాజిక న్యాయానికి నిదర్శనమని భట్టి విక్రమార్క అన్నారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఎన్నికల హామీల్లో భాగంగా ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ గృహ జ్యోతి పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అందించే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు.

## ఆస్తి కోసం రక్తపాతం




**ఘజియాబాద్:**ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్ జిల్లాలో చోటుచేసుకున్న రిటైర్డ్ ఇండియన్ ఎయిర్ ఫోర్స్ మాజీ అధికారి యోగేష్ (58) హత్య కేసు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. డిసెంబర్ 26న లోనీ ప్రాంతంలోని అశోక్ విహార్ కాలనీలో ఇంటికి తిరిగి వస్తున్న యోగేష్‌పై బైక్‌పై వచ్చిన ఇద్దరు దుండగులు కాల్పులు జరిపి హత్య చేశారు. మొదట ఇది అన్యుల చేతిలో జరిగిన దాడిగా భావించిన పోలీసులు, దర్యాప్తులో షాకింగ్ నిజాలను వెలికి తీశారు.నిపోలీసుల కథనం ప్రకారంఒ ఈ హత్య వెనుక యోగేష్ సొంత కుమారులే ఉన్నట్లు నిర్ధారణ అయ్యింది. తండ్రి ఆస్తిపై ఆశతో పాటు, తాము నివసిస్తున్న ఇంటిని ఖాళీ చేయాలని యోగేష్ కొంతకాలంగా ఒత్తిడి తెస్తుండటంతో కుమారులు తీవ్ర అసంతృప్తికి గురయ్యారు. ఈ నేపథ్యంలో తండ్రిని అడ్డుతొలగించుకోవాలనే దురుద్దేశంతో హత్యకు కుట్ర పన్నారు. తమ పక్కింట్లో నివసించే అరవింద్ (32) అనే వ్యక్తికి సుపారీ ఇచ్చి యోగేష్‌ను హతమార్చాలని ఒప్పందం కుదుర్చుకున్నారు.నిఆ సుపారీ మేరకు అరవింద్ తన బావమరిది నవీన్‌తో కలిసి ఈ దారుణానికి పాల్పడ్డాడు. నవీన్ కౌశాంబి జిల్లాలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. డిసెంబర్ 26న యోగేష్ ఇంటివద్దకు చేరుకునే సమయంలో బైక్‌పై వచ్చి అతడిపై కాల్పులు జరిపి పరారయ్యారు. ఈ కాల్పుల్లో యోగేష్ అక్కడికక్కడే మృతిచెందారు.నిబుధవారం సాయంత్రం ప్రధాన నిందితుడు అరవింద్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. అతడి వద్ద నుంచి పిస్టల్, బుల్లెట్లను స్వాధీనం చేసుకున్నారు. విచారణలో యోగేష్‌పై తానే కాల్పులు జరిపినట్లు అరవింద్ అంగీకరించాడు. ఘజియాబాద్ కోర్టు అతడిని 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీకి పంపింది. యోగేష్ ఇద్దరు కుమారులు, కానిస్టేబుల్ నవీన్ ప్రస్తుతం పరారీలో ఉన్నారని, వారి కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.నిఆస్తి కోసం తండ్రి ప్రాణాలకే ముప్పుగా మారిన ఈ ఘటన సమాజాన్ని తీవ్రంగా కలచివేస్తోంది. రక్త సంబంధాలనే మరిచిపోయే స్థాయికి మానవ సంబంధాలు దిగజారుతున్నాయా? అన్న ప్రశ్నలను ఈ కేసు మరోసారి ముందుకు తెచ్చింది.

## ఢిల్లీని కమ్మేసిన దట్టమైన పొగమంచు..

**న్యూఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీని శుక్రవారం ఉదయం దట్టమైన పొగమంచు పూర్తిగా కమ్మేసింది. దీంతో దృశ్యమానత భారీగా పడిపోయి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి గణాంకాల ప్రకారం శుక్రవారం ఉదయం నగరంలో గాలి నాణ్యత సూచిక 386గా నమోదైంది. నగరంలోని 26 గాలి పర్యవేక్షణ కేంద్రాల్లో గాలి నాణ్యత అత్యంత దారుణ స్థాయిలో ఉన్నట్లు వెల్లడైంది. ఆనంద్ విహార్ ప్రాంతంలో గాలి నాణ్యత సూచిక 423గా నమోదై పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారింది.నిపొగమంచుతో పాటు కాలుష్యం పెరగడంతో ప్రజలు అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దని వైద్యులు సూచిస్తున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు, శ్వాసకోశ సమస్యలు ఉన్నవారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు హెచ్చరిస్తున్నారు.

## కలెక్టర్ ను కలిసిన పంచాయతీరాజ్ శాఖ రాష్ట్ర డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి



**ములుగు జిల్లా జనవరి1 మన వార్త ప్రతినిధి** పంచాయతీరాజ్ శాఖ రాష్ట్ర డైరెక్టర్-బైరెడ్డి.భగవాన్ రెడ్డి శుక్రవారం ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా బైరెడ్డి భగవాన్ రెడ్డి కలెక్టర్-దివాకర కి పుష్పగుచ్చం అందించడంతోపాటు శాలువాతో సత్కరించారు.పంచాయతీరాజ్ శాఖ రాష్ట్ర డైరెక్టర్ గా నియామకమైన తరువాత మొదటిసారిగా కలెక్టర్ ను కలవటం పట్ల ఆయన భగవాన్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో భగవాన్ రెడ్డి తో కాంగ్రెస్ పార్టీ వెంకటాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్-బండి శ్రీనివాస్,నాయకులు బుర్ర సమ్మయ్య గౌడ్,భేతి.సతీష్ మరియు తదితరులు ఉన్నారు.

## మధిర రామాలయం పునర్నిర్మాణం కోసం విజ్ఞాపన చేసిన ఆలయ కమిటీ

**మధిర, జనవరి2( మన వార్త):** మధిరలోని రామాలయం నిర్మాణం జరిగి సుమారు 775 సంవత్సరాలు అయినందున గర్భగుడి, గుడి శిఖరాలు, ధ్వజస్తంభం, యాగశాల, పాకశాల, ఆవరణ, సరియైన డ్రైనేజీ



వ్యవస్థ లన్నియు చాలా ఇబ్బంది కరమైన పరిస్థితిలో ఉన్నవని భక్తులు ఆవేదన వెలిబుచ్చారు.నినిరామాలయం ఉత్తర భాగంలో స్వామివారి కల్యాణ వేదిక కూడా శిథిలావస్థకి వచ్చి రాముల వారి కళ్యాణం చేయటానికి ఇబ్బంది కరంగా ఉన్నది వాపోతున్నారు.నినిమధిర శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో మధిర అభివృద్ధి మరియు అడ్వైజర్ కమిటీ సభ్యులుగా డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, మిరియాల వెంకటరమణ గుప్తా, వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, బెజవాడ రవిబాబు, రంగా శ్రీనివాసరావు, తన్నీరు రామకృష్ణ, పారుపల్లి విజయ్ లతో ఏర్పడిన కమిటీ మధిర లోని అభివృద్ధి కార్యక్రమాలకు కావలసిన ప్రణాళికను సిద్ధం చేసే క్రమంలో రామాలయానికి విచ్చేసిన సందర్భంగా రామాలయ భక్త బృందం ఆధ్వర్యంలో రామాలయం పునర్నిర్మాణం కొరకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అభివృద్ధి కమిటీ ఆలయం మొత్తం సందర్శించి భక్తబృందం తెలియజేసిన ప్రతిపాదనలు భట్టి,దృష్టికి తీసుకువెళ్లి పునర్నిర్మాణం కొరకు శాశ్వత పరిష్కార కార్యాచరణ తీసుకునే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.నినిఈ కార్యక్రమంలో రామాలయం పూజారులు జనార్ధనా చార్యులు, నారాయణా చార్యులు, రామానుజార్యులు, మున్సిపాలిటీ డి ఇ నరేష్ రెడ్డి, రామాలయం మాజీ చైర్మన్ పుల్లఖండం సత్యనారాయణమూర్తి, పుల్లఖండం చంద్రశేఖర్, శివరాజు శ్రీనివాసరావు, మధిర మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చారు గుండ్ల నరసింహమూర్తి పట్టణ అధ్యక్షులు వంగవేటి రాజశేఖర్, బిక్కి ప్రసాద్, గద్దం మల్లికార్జునరావు, పారుపల్లి వెంకటేశ్వరరావు, మాధవరపు నాగేశ్వరరావు, తోట సాయి, బాబ్లా, కొల్లా శ్రీనివాసరావు, కోన నరసింహారావు, బండారు నరసింహారావు, అవధానుల భాస్కర్ శాస్త్రి, నీలిమ, కొల్లా శైలజ, ఉష, మునగాల రాధ తదితర పాల్గొన్నారు.

## రెవెన్యూ డిపార్ట్మెంట్ పై , నమ్మకం మరింత పెరిగేలా ప్రజలకు సేవ చేయాలి

**-జిల్లా కలెక్టర్ కె హైమావతి రెవెన్యూ అధికారులకు సూచన...**

**సిద్దిపేట జిల్లా, జనవరి 2,( మన వార్త ప్రతినిధి )** రెవెన్యూ డిపార్ట్మెంట్ పై , నమ్మకం మరింత పెరిగేలా ప్రజలకు సేవ చేయాలని జిల్లా కలెక్టర్ కె హైమావతి రెవెన్యూ అధికారులకు సూచించారు. శు



క్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో తెలంగాణ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం ట్రేసా ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేచేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ట్రేసా క్యాలెండర్ ను ఆవిష్కరించి రెవెన్యూ ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి సేవా అవసరమైన ముందు సంప్రదించేది రెవెన్యూ అధికారులనేనని, మీపై నమ్మకంతో మీ వద్దకు వచ్చే ప్రజలకు పరదర్శకంగా సేవలందించి రెవెన్యూ డిపార్ట్మెంట్ కు మరింత మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు సమాధానంగా అందించడంలో ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ భవ్య, కలెక్టరేట్ ఏవో రాజ్ కుమార్, ట్రేసా నాయకులు అబ్దుల్ రహమాన్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## ఓపెన్ జిమ్ ఏర్పాటు కోసం భూమి పూజ..



**సిద్ధిపేట జిల్లా, జనవరి 2, ( మన వార్త ప్రతినిధి)** సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం అందె గ్రామంలో నూతనంగా ఏర్పాటు కానున్న ఓపెన్ జిమ్ ఏర్పాటు పనులకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కడారి యాదగిరి గారి ఆధ్వర్యంలో, ప్రజాప్రతినిధులు □ గ్రామ పెద్దల సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ,నిగ్రామ యువతకు, విద్యార్థులకునిఆరోగ్య పరిరక్షణ & ఫిట్నెస్ అభివృద్ధి లక్ష్యంగా,ఈ ఓపెన్ జిమ్ ఏర్పాటైందని తెలిపారు.గ్రామ అభివృద్ధి దిశగానిప్రజలకు ఉపయోగపడే సౌకర్యాలే మా లక్ష్యం అని సర్పంచ్ యాదగిరి, పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పాలక వర్గం, ఉపసర్పంచ్ పర్శరాములు, రాజేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు, రవీందర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, సత్యం, రాజకుమార్, ప్రవీణ్, కూమర్, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడిలో పిల్లలకు దుస్తుల పంపిణీ...




**ఇల్లంతకుంట,జనవరి 02 (మన వార్తా ప్రతినిధి):** ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామంలో శుక్రవారం అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వొల్లాల రజిత వెంకటేశం పాల్గొని చిన్నారులకు దుస్తులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారుల విద్య, ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులతో పాటు సమాజం మొత్తం బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని తెలిపారు.అంగన్వాడి కేంద్రాల ద్వారా పిల్లలకు అవసరమైన మౌలిక సదుపాయాలు సమర్థంగా అందేలా గ్రామపంచాయతీ ఎల్లప్పుడూ సహకరిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి విజయలక్ష్మి, అంగన్వాడి టీచర్ బండారి మంగ,3వ వార్డు సభ్యురాలు గోనపల్లి లావణ్య వెంకటేశం,5వ వార్డు సభ్యుడు బట్టి క్రాంతి,పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు 64 మంది క్రీడాకారులు, క్రీడాకారిణీలు ఎంపిక



**చేగుంట జనవరి 2ని(మన వార్త ప్రతినిది)** చేగుంటలోని మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం గ్రౌండ్లో జరిగిన మెదక్ జిల్లా స్థాయి అండర్ 15 సెమీ టాకిల్ బాల బాలికల అండర్ 18 టాకిల్ రగ్బీ పోటీలకు జిల్లా నలుమూలల నుండి దాదాపు 200 మంది క్రీడాకారులు పాల్గొనగా అందులో నుంచి మంచి ప్రతిభ చూపిన 16 మంది బాలికలు 16 మంది బాలురను సెలెక్ట్ చేయడం జరిగిందనీ కోచ్ కరణం గణేష్ రవికుమార్ తెలిపారు.అండర్ 15 బాలికల విభాగంలో ఎంపికైన వారు కీర్తన, నందిని, నికిత, శ్రీకారుణ్య, కల్పన, హరిణి సింగ్, లావణ్య, వర్షశ్రీ, దివ్య, నందిని, నమ్రిన్, కృతిక,స్టాండ్ బై గా స్ఫూర్తి, శ్రీవల్లి, కల్పన అండర్ 15 బాలుర విభాగంలో ఎంపికైన వారు వేణుగోపాల్,అక్షయ్, కుమార్, సాయి రెశ్వంత్, జీవన్,రఘునందన్, సాత్విక్, హర్షవర్ధన్, రాజేష్, యశ్వంత్, గౌతం, స్టాండ్ పైగా ప్రవీణ్, భరత్, ధనుష్ ఎంపికైనారు అండర్ 18 బాలికల విభాగంలో ఎంపికైన వారు వందన,సారీబా,లేఖ, మమత, జోష్న, భవాని, లక్ష్మీదేవి, వైష్ణవి, అమూల్య, దివ్య,వర్షశ్రీ, రాణి,స్టాండ్ బై గా సుప్రియ,కీర్తన,మాయవతి అండర్ 18 బాలుర విభాగంలో ఎంపికైన వారు విష్ణు శ్రీ చరణ్, రామాంజనేయులు, అరవింద్, ప్రశాంత్, అనిల్, కెవిన్, రంజిత్, ఆదర్శ్, విష్ణు, పండరి, ఇందల్ సింగ్, ధీరజ్, స్టాండ్ బై గా అజయ్, అక్షిత్,రాకేష్ ఎంపికయ్యారు,వీరంతా రాష్ట్ర స్థాయిలో నిర్వహించే పోటీలలో పాల్గొంటారని కోచ్ కరణం గణేష్ తెలిపారు ఈ కార్యక్రమంలో చేగుంట గ్రామ సర్పంచ్ స్రవంతి సతీష్, ఉపసర్పంచ్ రఫీక్,జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ కృష్ణారెడ్డి రెఫరీలు మహేష్, నవీన్, నరేష్, పీడీలు ప్రవీణ్,చంటి, సరిత, శిల్ప, భాగ్యశ్రీ, రజిత, అనీలా తదితరులు పాల్గొన్నారు.

## బ్రైడల్ జ్యువెలరీ షో చందానగర్ మలబార్ గోల్డ్ ఎండ్ డైమండ్స్ 02 జనవరి నుండి 11 జనవరి 2026 వరకు





**శేరిలింగంపల్లి జనవరి 02 (వన వార్త ప్రతినిధి)** ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్నమరియు అతి పెద్ద బంగారు నగల రిటైల్ వ్యాపార సంస్థల్లో ఒకటైన మలబార్ గోల్డ్ & డైమండ్స్, తమ "బ్రైడల్ జ్యువెలరీ షోని మలబార్ గోల్డ్ & డైమండ్స్, చందానగర్ షోరూంలో ప్రారంభించారు ఈ "బ్రైడల్ జ్యువెలరీ షో 02 జనవరి నుండి 11 జనవరి, 2026 వరకు వరకు కొనసాగుతుంది. ఈ ప్రచారానికి ఎంపిక చేసిన ఇతివృత్తం (షో ది వే). ఈ ఇతివృత్తం ద్వారా భిన్న ప్రాంతాలు, విభిన్న సంస్కృతులు మరియు సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ నవ వధువుల కోసం కళాత్మకంగా రూపొందించిన ఆభరణాలు ప్రదర్శించబడతాయి.నిభారత దేశంలో వివాహం అనేది రోజుల తరబడి చేసుకొనే అతి పెద్ద వేడుక. ఎన్నో కుటుంబాలు ఎందరో బంధువులు విచ్చేయడం, తమ ఆచార వ్యవహారాలతో ఒకరినొకరు గౌరవించుకోవడం, ఆలింగనాలు పలకరింపులతో కూడిన ఉద్విగ్న క్షణాలు, ఎటు చూసినా జన సందోహంతో అదొక పెద్ద వేడుక. ఈ అసాధారణ పరిస్థితిని సైతం సానుకూల మారంలో ముందుకు తీసుకెళ్తూ, నేటి వధువు కోసం మలబార్ గోల్డ్ & డైమండ్స్ ఒక సరికొత్త ధోరణి నెలకొల్పింది, తన వివాహం తనకెప్పటికీ సుమధురమని భావించేలా షో ది వే సందేశంతో ముందుకు వచ్చింది. కొత్త పెళ్లికూతురి అందచందాల నుండి పొందిన ప్రేరణతో విస్మయపరిచే ఆభరణాల సేకరణలను ఈ ప్రచారంలో భాగంగా ప్రదర్శిస్తోంది మలబార్ గోల్డ్ & డైమండ్స్.నిఅంతే కాకుండా, మలబార్ గోల్డ్ & డైమండ్స్ ఇతర బ్రాండ్లు అయిన భారతీయ వారసత్వ ఆభరణాలు మరియు హస్తకళారూపాల ఆభరణాల బ్రాండ్ 'డివైన్' వజ్రాభరణాల బ్రాండ్ 'మైన్', అన్ కట్ వజ్రాభరణాల బ్రాండ్ 'ఎరా' మొదలైనవి కూడా ఈ ప్రచారంలో చోటుచేసుకున్నాయి.నిఈ "బ్రైడల్ జ్యువెలరీ షో సందర్భంగా ప్రతి కొనుగోలుపై ప్రత్యేక ఆఫర్లను పొందండి. బంగారం, రత్నాభరణాలు మరియు అన్ కట్ ఆభరణాల తరుగు చార్జీలపై 30% వరకు తగ్గింపు, వజ్రాభరణాల వజ్రాల విలువ పై 30% వరకు తగ్గింపు, 2026 జనవరి 18 వరకు మాత్రమే షరతులు వర్తిస్తాయి.నిమలబార్ గోల్డ్ & డైమండ్స్ నిబద్ధతలో భాగంగా, తమ వినియోగదారులకు 11 న్యాయమైన వాగ్దానాలను అందిస్తుంది. ఖచ్చితమైన తయారీ ధర, రాళ్ల బరువు, నికర బరువు మరియు ఆభరణాల రాళ్ల విలువతో కూడిన పారదర్శక ధరల పట్టి, ఆభరణాలకు జీవితకాల ఉచిత నిర్వహణ, పాత బంగారు ఆభరణాలను తిరిగి విక్రయించేటప్పుడు బంగారానికి 100 శాతం విలువ మరియు వజ్రాభరణాల పై 100% విలువ లభిస్తుంది. బంగారం మార్పిడిపై శూన్య తగ్గింపు, నూరు శాతం బి.ఐ.ఎస్ హాల్ మార్కుతో ధృవీకరించబడిన స్వచ్ఛమైన బంగారం, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా 28-పాయింట్ల నాణ్యత పరీక్షలు నిర్వహించిన ఐజీఐ మరియు జిఐఎ ధృవీకరించిన వజ్రాభరణాలు, బైబ్యాక్ గ్యారెంటీ, నాణ్యతను తనిఖీ చేయడానికి క్యారెట్ ఎనలైజర్, జీవితకాల నిర్వహణ మరియు బాధ్యతాయుతమైన మూలాల నుండి బంగారం సేకరణ వంటి వాగ్దానాలను అందిస్తుంది.

## మాటలకే కాదు పనులకు ప్రాధాన్యం

**-డ్రైనేజీ సమస్యను అక్కడికక్కడే పరిష్కరించిన సర్పంచ్ మామిడి రాజు..**

**ఇల్లంతకుంట,జనవరి 02 (మన వార్త ప్రతినిధి);** ఇల్లంతకుంట మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీలో డ్రైనేజీ అస్తవ్యస్తంగా



ఉండి మురికినీరు పేరుకుపోయి దుర్గంధం వస్తుండడంతో శుక్రవారం ఇందిరమ్మ కాలనీని నూతన సర్పంచ్ మామిడి రాజు సందర్శించి వెంటనే స్పందించి సెప్టిక్ ట్యాంకర్ తెప్పించి డ్రైనేజీలో నిలిచిన మురుగునీటిని,వ్యర్థాలను తొలగించేలా చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకవర్గం సహాయంతో గ్రామప్రజల ఆరోగ్యం,పరిశుభ్రత పైన ప్రత్యేక శ్రద్ధ చూపిస్తామని అందులో భాగంగా గ్రామంలోని అన్ని వాడలలోని డ్రైనేజీలు,పరిసరాలను పరిశుభ్రం చేపిస్తామని అన్నారు.కాలనీ వాసులు మాట్లాడుతూ నికొన్ని సంవత్సరాలుగా పేరుకుపోయిన మురికి నీరు,వ్యర్థాల వలన అనేక ఆరోగ్య సమస్యలు,ఇబ్బందులు ఎదుర్కొన్నామని సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టిన వెంటనే తమ కాలనిలో మురికినీరు,వ్యర్థను తొలగించి తమకు ఉపశమనం కల్గించనందుకు సర్పంచ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ చంద్రశేఖర్,వార్డు మెంబర్లు రాకం సుమన్,ఎర్రోజు దీపికా రవితేజ,సిబ్బంది ఎలుక రాము,కాలనీ వాసులు తిప్పారపు శ్రీనివాస్,దాసు,చాంద్,విఠల్,రవి,ధనుంజయ్,రాజు మహిళలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల సాధనే లక్ష్యంగా ఈ నెల 5న నిరాహార దీక్ష



**-పోరాటాలతో సమస్యలకు పరిష్కారం...**

**-సామాజిక ఉద్యమ కారుడునిసావనపెల్లి రాకేష్...**

**ఇల్లంతకుంట,జనవరి 02( మన వార్త ప్రతినిధి );**తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం నుండి మొదలుకొని మండలములోని అన్ని గ్రామాల కచ్చ రోడ్లను మెరుగుపరిచి తార్ రోడ్డు (డబల్ రోడ్డు) ఇల్లంతకుంట నుండి కరీంనగర్ వెళ్ళడానికి వంతడుపుల,కందికట్కూర్, పొత్తూరు మీదుగా మల్లాపూర్ వరకు మంజూరు చేయాలని,మండలములోని అన్ని వర్గాల పిల్లలకు ఇంటర్ తర్వాత చదువుకోవడానికి డిగ్రీ కళాశాల మంజూరు చేయాలని,ఇల్లంతకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రి గా ఏర్పాటు చేయాలనీ,అన్ని గ్రామాల యువకులతో ఐక్య వేదిక ఏర్పరచి నా నాయకత్వాన వారం రోజులు నిరాహార దీక్షలను చేపట్టాము వివిధ గ్రామాల నుండి యువకులు, విద్యార్థులు, ప్రజలు పూర్తి స్థాయిలో దీక్షకు సంఘీభావం ప్రకటించారు.పట్టుదలతో 1)తార్ రోడ్డు నిర్మాణం,2)50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి3)ఇల్లంతకుంట బస్టాండ్ లో తాత్కాలిక మరుగుదొడ్లు సాధించాము, అందరికీ తెలిసిన విషయమే.ఈ నెల అనగా తేది/05/01/2026 సోమవారం రోజున ఇల్లంతకుంట మండల కేంద్రంలో డా "బి. ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద మండల ప్రజా సమస్యలు, వెంటనే పరిష్కరించాలని కోరుతూ మరియు డిగ్రీ కళాశాల మంజూరు చేయాలనీ ప్రజా సమస్యల పోరాట సమితి,ఆధ్వర్యంలో లినిరాహార దీక్ష చేపట్టడం జరుగుతుంది.నిమండలములోని అన్ని గ్రామాల మేధావులు, యువకులు, విద్యార్థులు, ప్రజలు రాజకీయ పార్టీలకు అతీతంగా పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలనీ విజ్ఞప్తి చేస్తున్నాము.

## బత్తిని మొగులయ్య గౌడ్ జయంతి సందర్భంగా ఘన నివాళులు



**మంచిర్యాల, జనవరి 02 (మన వార్త ప్రతినిధి):** తెలంగాణ బలహీన వర్గాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహనీయుడు, బలహీన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన బత్తిని మొగులయ్య గౌడ్ 108వ జయంతిని శుక్రవారం జిల్లాలోని రామకృష్ణాపూర్ పట్టణంలోని టీబీఎస్ఎస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బత్తిని మొగులయ్య గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సంఘం అధ్యక్షులు రాజలింగు మోతె మాట్లాడుతూ, బత్తిని మొగులయ్య గౌడ్ బలహీన వర్గాల అభ్యున్నతికి, సామాజిక న్యాయం కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. విద్య, ఉపాధి, సామాజిక గౌరవం కోసం ఆయన చూపిన దారిలో యువత నడవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ, బలహీన వర్గాల సంక్షేమం కోసం సంఘం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.ని ఈ కార్యక్రమంలో తెలంగాణ బలహీన వర్గాల సంక్షేమ సంఘం జిల్లా నాయకులు ఆడెపు సురేందర్, తుంగ వెంకటేష్ లు పాల్గొన్నారు.

## కడ్తాల్ మండల కేంద్రంలో మృతుని కుటుంబానికి అండగా ఆర్థిక సహాయాలు చేసిన బిఆర్ఎస్ నాయకులు



**కల్వకుర్తి జనవరి 2 మన వార్తప్రతినిధి** మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్. మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్. మాజీ సర్పంచ్ లక్ష్మి నరసింహారెడ్డి కడ్తాల్ మండల కేంద్రంలోని నిన్న సాయంత్రం బోసు నారయ్య అనారోగ్యంతో మరణించారు వారి మృతదేహానికిపూలమాలవేసినివాళు లర్పించారు.వారి కుటుంబ సభ్యులను ధైర్యం చెప్పి అధైర్య పడవద్దని పరామర్శించి కడ్తాల్ మాజీ జెడ్పిటిసి రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ తన ట్రస్ట్ నుండి 5000 రూపాయలు ఆర్థిక సాయంచేయడంజరిగింది.అలాగే కడ్తాల్ మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ 5000 రూపాయలు ఆర్థిక సాయం కడ్తాల్ మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి 5000 రూపాయలను బోసు నారయ్య కుటుంబ సభ్యులను ఆర్థికసహాయంఅందించారు.ఈరోజు ఉదయం ఎంగిడి బాలయ్య ఏ.పీ.జీ.బి.బ్యాంక్ రిటైర్మెంట్ ఉద్యోగి ఉదయం 4 గంటలకు మరణించారు.ఇట్టి విషయం తెలుసుకున్న కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ బిఆర్ఎస్ నాయకులతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ. మాజీ డైరెక్టర్ లాయక్ అలీ.నాయకులు అశోక్.నరసింహ. సురేష్. యాదయ్య. వెంకటేష్. శ్రీను.జంగయ్య. నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణ వైన్ షాప్ ని వేరే చోటుకు తరలించాలి

**జమ్మికుంట, జనవరి 02( మన వార్త ప్రతినిధి):** పట్టణంలోని కృష్ణ వైన్ షాపులను వేరే చోటికి తరలించాలని కోరుతూ పట్టణ శాఖ ఆధ్వర్యంలో నాయకులు ఎక్సైజ్ సిఐ కి నివినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూనికృష్ణ వైన్ షాప్ ప్రభుత్వ డిగ్రీ మరియు జూనియర్ కళాశాల కి కేవలం




90 మీటర్ల దూరంలో, కాకతీయ స్కూల్ గేటు కి 50 మీటర్ల దూరంలో ఏర్పాటుచేయడం వలన కళాశాలకు వెళ్ళే విద్యార్థి, విద్యార్థినిలకు తాగుబోతుల ద్వారా వేదింపులు తప్పడం లేదని, అలాగే యువ విద్యార్థులు వ్యసనానికి అలవాటు పడే అవకాశం ఉందని,సమీపంలోని గీతామందిర్,కన్యకాపరమేశ్వరి దేవాలయాలకు వెళ్లే మహిళా భక్తులకు తీవ్ర ఇబ్బందులు నితప్పడం లేదని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర రహదారికి అనుకొని, కళాశాలలకు దగ్గర ఉన్న కృష్ణ వైన్ షాప్ ను వేరే చోటుకు తరలించాలని డిమాండ్ చేశారు. అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని లేనియెడల ఆందోళన కార్యక్రమాలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు.ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కోలకానీ రాజు, జిల్లా ఓబీసీ మోర్చ ప్రధానకార్యదర్శి ఆకుల రాజేందర్, దొంతుల రాజ్ కుమార్, రాజేష్ ఠాకుర్, కైలాసకొటి గణేష్, దాసరి రవిందర్, యాంసాని సమ్మయ్య, అప్పాల రవిందర్, కొండపర్తి ప్రవీణ్, మురికి మహేష్, ఇటుకాల స్వరూప, నిరుపమా రాణి, బచ్చు శివన్న, కొండ్లె నగేష్, దొడ్డే వేణుగోపాల్, మెరుపురి రాజు, ఉడుగుల మహేందర్, పొనగంటి రవి, తూడి రవిచందర్, ఆవాంచ వెంకటేష్, ఆకుల పోచయ్య, తిరుపతి, సిరియాల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలి

**–జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మోకాళ్లపై నిరసన...**

**మంచిర్యాల, జనవరి 02 (మన వార్త ప్రతినిధి):** కేంద్ర ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతిని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఐబి చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద మోకాళ్లపై



నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, దేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు అయిన సావిత్రిబాయి పూలేను కేంద్ర ప్రభుత్వం గుర్తించకపోవడం అంటే ఇది బీసీ మహిళల పట్ల వివక్షగా భావిస్తున్నామన్నారు. మహిళలు వంటింటికే పరిమితమైన రోజుల్లో మూఢనమ్మకాలు రాజ్యమేలుతున్న కాలంలోనే మహిళలకు చదివేంటి అనే కాలంలోనే చదువుకొని ఉపాధ్యాయ వృత్తిని చేతబూని అణగారిన కులాలకు చదువు ప్రాముఖ్యతను చెప్పి అనేక పాఠశాలలను ప్రారంభించి చదువు చెప్పిన ధీరవనితకు కేంద్ర ప్రభుత్వం సరైన గుర్తింపు ఇవ్వాలంటే సావిత్రిబాయి జయంతిని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించాలని అన్నారు. భారతరత్న ప్రకటించి కేంద్ర సెక్రటేరియట్ లో సావిత్రిబాయి పూలే విగ్రహాన్ని ప్రతిష్టించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సావిత్రిబాయి పూలేకు భారతరత్న సాధించేవరకు, అదేవిధంగా కేంద్ర సెక్రటేరియట్ లో విగ్రహం ప్రతిష్టించేంతవరకు సావిత్రిబాయి పూలే జయంతిని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించేంతవరకు బీసీ మహిళలను చైతన్యం చేసి ఉద్యమాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి శాఖపూరి భీమ్సేన్, రాష్ట్ర బీసీ నాయకులు గజెల్లి వెంకటయ్య, చంద్రగిరి చంద్రమౌళి, రాజన్న చారి, చెలిమల అంజయ్య, కీర్తి బిక్షపతి, అంకం సతీష్, వేముల అశోక్, భీం రావ్ తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి రెవెన్యూ సదస్సులలో దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించే విధంగా చర్యలు



**–జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్...**

**మంచిర్యాల, జనవరి 02 (మన వార్త ప్రతినిధి):** ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని చెన్నూరు మండలం కిష్టంపేటలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో డిగ్రీ కళాశాలలో చేపట్టిన అదనపు గదుల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. చెన్నూరు మండల కేంద్రంలోని 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించారు. వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రజలకు వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ఆసుపత్రుల నిర్మాణం చేపట్టి వైద్య సేవలను అందుబాటులో ఉంచుతుందని తెలిపారు. ఈ క్రమంలో నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయాన్ని తహశీల్దార్ మల్లికార్జున్ తో కలిసి సందర్శించారు. వివిధ భూ సమస్యలపై భూభారతి రెవెన్యూ సదస్సులలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి రికార్డులతో సరి చూసి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వివిధ ధ్రువపత్రాల కొరకు అందిన దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి త్వరగా జారీ చేసే విధంగా అధికారులు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన బిడ్డ నిఖిత నాయక్ ఉన్నతచదువులకు భరోసా కల్పించిన ఉప్పలచారిటబుల్ ట్రస్ట్ అధినేత ఉప్పల వెంకటేష్

**కల్వకుర్తి.జనవరి02 మనవార్తప్రతినిధి** కల్వకుర్తినియోజకవర్గం,మాడుగుల మండలం,కలకొండ గ్రామం,సంద్రాల గడ్డ తండాకు



చెందిన గిరిజన బిడ్డ నిఖిత నాయక్ అనే అమ్మాయి ఉన్నతచదువులుచదువుకోవడానికి ఆర్థిక సోమత లేక సహాయం కోసం ఈరోజు రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత ఉప్పల వెంకటేష్ ని కలవడం జరిగింది. వెంటనే స్పందించిన ఆయన సంద్రాల తండకు గిరిజన బిడ్డ నికిత నాయక్ ఉన్నత చదువుల కోసం తన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 20,000రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. సహాయం పొందిన విద్యార్థిని కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఎంతోమంది నిరుపేదలకు ఉన్నత చదువుల కోసం సహాయం చేస్తున్న గొప్ప వ్యక్తి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత ఉప్పల వెంకటేష్ అని తమ బిడ్డ చదువు కోసం ఈరోజు 20 వేల రూపాయల ఆర్థిక సాయం చేయడం జరిగిందని రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ కి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు గోపాల్ నాయక్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తిరుమణి. శ్రీశైలం. గౌడ్,దారమోని గణేష్. తదితరులు పాల్గొన్నారు.

## పాడి పశువులకు వైద్య పరీక్షలు..



**జమ్మికుంట, జనవరి 02( మన వార్త ప్రతినిధి):** మండలంలోని గంగ్రపల్లి గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ మరియు జిల్లా పశుగణాభివృద్ధి శాఖ సంయుక్త సహకారంతో శుక్రవారం పాడి పశువులకు ఉచిత గర్భకోష వ్యాధుల నిర్వహణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని గంగ్రపల్లి గ్రామ సర్పంచ్ తోట కవిత లక్ష్మణ్ ప్రారంభించారు.ఇందులో 85 పశువులకు సూడి పరీక్షలు గర్భకోశ వ్యాధుల చికిత్సలు చేశారు. 25 లేగదూడలకు నట్టల నివారణ మందులు ఇచ్చారు. 17 పశువులకు సాధారణ చికిత్సలు చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మేక బీరేందర్, డాక్టర్ రాజకుమార్ ,డాక్టర్ విజేందర్, డాక్టర్ అంబి రాజేష్, గోపాలమిత్ర సూపర్వైజర్ రామ్ రెడ్డి,ఇల్లంతకుంట జే ఈ ఓ తిరుపతి, రాచపల్లి జే ఈ ఓ రవీందర్, గోపాల మిత్రులు రావుల తిరుపతి, సంపత్, రాజ్ కుమార్, మహేందర్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య



**–జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్...**

**మంచిర్యాల, జనవరి 02 (మన వార్త ప్రతినిధి):** ప్రభుత్వ విద్యా సంస్థలలో విద్యార్థినీ, విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని వేమనపల్లి మండలం నీల్వాయి లో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో చేపట్టిన అదనపు గదుల నిర్మాణ పనులు, వంటశాలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి కుమారస్వామి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు, విద్యార్థినీ, విద్యార్థులకు వేరువేరుగా మూత్రశాలలు, ప్రహరీ గోడ ఇతర సదుపాయాలతో పాటు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందిస్తూ, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించడం జరుగుతుందని, నిష్ణాతులైన ఉపాధ్యాయుల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించి వంటశాల, భోజనశాల, మధ్యాహ్న భోజనం నాణ్యత పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఆహారం నాణ్యతలో ప్రమాణాలు పాటించాలని, విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలని తెలిపారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని, పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. విద్యార్థులతో మాట్లాడుతూ, పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలు, మధ్యాహ్న భోజనం నాణ్యత పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాల చేబర్తి లో రూమ్ టు రీడ్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లైబ్రరీ




**సిద్దిపేట జిల్లా, జనవరి 2, ( మన వార్త ప్రతినిధి )** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల చేబర్తి లో రూమ్ టు రీడ్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లైబ్రరీనీ మర్కూక్ మండల విద్యాధికారి వెంకట్రాములు,మర్కుక్ మండల ఎంపీడీవో విక్రమ్,గ్రామ సర్పంచ్ ర్యాకం యాదగిరి, తో కలిసి ప్రారంభించారు. లైబ్రరీ లో పిల్లల స్థాయికి అనుగుణంగా 600 పుస్తకాలు అందించడం జరిగినది. స్టడీ టేబుల్ 4, దరి చాపలు 4, బీరువాలు 4, తరగతి సి ఐ సి ఓ, రిజిస్టర్ సమకూర్చడం జరిగినది. మండల విద్యాధికారి వెంకట్రాములు, మాట్లాడుతూ లైబ్రరీ ఆవశ్యకతను గురించి తెలియజేస్తూ లైబ్రరీలో పిల్లల స్థాయికి అనుగుణంగా కథల పుస్తకాలు అందుబాటులో ఉన్నవి. వాటిని చదివిస్తూ ప్రతి పిల్లవాడికి రీడింగ్ స్కిల్స్ డెవలప్ చేయాలి అని వివరించారు. ప్రీ ప్రైమరీ తరగతి గదికి లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ భీమా ఆర్థిక సహకారంతో ప్రీ ప్రైమరీ తరగతి గదికి రంగురంగుల బొమ్మలతో పెయింటింగ్ చేయించడం జరిగినది. ఇందుకుగాను 45 వేల రూపాయలు ఆర్థిక సహకారం అందించడం జరిగినది. ఇట్టి ప్రీ ప్రైమరీ తరగతి గదిని మండల విద్యాధికారి వెంకట్రాములు , ఎంపీడీవో విక్రమ్,డిస్టిక్ లయన్ గవర్నర్ అమర్నాథ్ రావు, గ్రామ సర్పంచి ర్యాకం యాదగిరి,తో కలిసి ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో చేయబర్తి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శంకర్ రెడ్డి,గ్రామ ఉపసర్పంచ్ శ్రీకాంత్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహులు, ఏ ఏ పి సి చైర్మన్ అఖిల, వార్డు సభ్యులు పాఠశాల ఉపాధ్యాయులు ఉమారాణి,జ్యోతి,శ్రీధర్,కమలాకర్ రెడ్డి,రాణి రూమ్ టు రీడ్ కో ఆర్డినేటర్ పల్లె వెంకన్న, విద్యార్థుల తల్లిదండ్రులు యువకులు పాల్గొన్నారు. చేబర్తి నూతన గ్రామపంచాయతీ పాలక వర్గాన్ని పాఠశాల ఉపాధ్యాయులు సన్మానించడం జరిగినది.


## రమావత్ రాములు మృతికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషనర్ గోలి శ్రీనివాస్ రెడ్డి



**కల్వకుర్తి. జనవరి 2 మన వార్తా ప్రతినిధి** వెల్దండ మండలంపల్గుతండా గ్రామానికి చెందిన రామావత్ రాములుఇటీవలపరమపదించగా,తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి మృతుని నివాసానికివెళ్లికుటుంబసభ్యులనుపరామర్శించారు.గోలి శ్రీనివాస్ రెడ్డి మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు మరియు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రభుత్వ తరఫునఅవసరమైనసహాయసహకారాలుఅందించబడతాయని భరోసా ఇచ్చారు.ఈ పరామర్శలో బిఆర్ఎస్ పార్టీజిల్లానాయకులునాగులునాయక్,నారాయణపూర్ తండా మాజీ సర్పంచ్ అంజినాయక్,సుభాష్,రాఘయిపల్లి ఉప సర్పంచ్ కొండల్ యాదవ్,వార్డు సభ్యులు కృష్ణ,నాయకులు సుమన్, శ్రీను, సంతోష్,రాజేందర్, రమేష్ నాయక్, నరేందర్, రాజు. వార్డు నంబర్ శంకర్, సభావత్ గోపాల్ నాయక్,శ్రీను వార్డు నంబర్, రమేష్ నాయక్, చంద్రశేఖర్,భీమా నాయక్, రాములునాయక్,దామ్లా,శంకర్,రవి,నందియా,కిష్టా నాయక్ తదితర స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మొక్క పోషకాల ఆవశ్యకత పై డీలర్లకు శిక్షణ...

**రామాయంపేటనిజనవరి 2ని,(మన వార్త ప్రతినిధి)** వ్యవసాయ శాఖ మరియు జాతీయ వ్యవసాయ విస్తరణ నిర్వహణ సంస్థ సౌజన్యంతో, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ ఇన్పుట్ డీలర్ల కోసం 48 వారాలపాటు నిర్వహిస్తున్న సాంకేతిక శిక్షణ కార్యక్రమం భాగంగా ఈ రోజు రామయంపేట రైతు వేదికలో నేల సంరక్షణ మరియు వివిధ మొక్క పోషకాల ఆవశ్యకత'' పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇన్‌చార్జి వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీ రాజ నారాయణ ముఖ్య అతిథిగా హాజరై, డీలర్లకు వ్యవసాయ సాంకేతిక అంశాలపై మార్గదర్శకత్వం వహించారు. రైతులకు నేరుగా ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు అందించే డీలర్లు శాస్త్రీయ జ్ఞానంతో సిద్ధంగా ఉంటే, సరైన ఎరువులు, గుణాత్మక విత్తనాల ఎంపికలో రైతులకు మెరుగైన సలహాలు ఇవ్వగలరని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.శ్రీ రాజ నారాయణ మాట్లాడుతూ, 48 వారాల ఈ శిక్షణలో మొత్తం 40 క్లాస్ రూమ్ బోధన సెషన్లు, 8 క్షేత్ర సందర్శన/క్షేత్ర ప్రదర్శనల ద్వారా డీలర్లకు నేల ఆరోగ్యం, ఎరువుల సమతుల్య వినియోగం, పంటల పోషక లోపాల గుర్తింపు, పురుగులు□వ్యాధుల నియంత్రణ వంటి అంశాలపై లోతైన అవగాహన కల్పించబడుతుందని తెలిపారు.నేడు మృతిక శాస్త్రం పై రిటైర్డ్ సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ ఆరిఫ్ ఖాన్ డీలర్లకు నేల రకాలు, నేలలో ప్రధాన, ఉప, సూక్ష్మ పోషకాల పాత్ర, నేల నమూనాల సేకరణ, నేల పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువుల సిఫార్సులపై వివరంగా శిక్షణ అందించారు. నేల ఆరోగ్యం కాపాడితేనే దిగుబడులు స్థిరంగా పెరుగుతాయని, సేంద్రియ పదార్థాల వినియోగం, పంటల మార్పిడి, సేంద్రియ ఎరువుల పంటల ప్రాముఖ్యతను కూడా ఆయన వివరించారు.



## టీజిటీఏ రాష్ట్ర అధ్యక్షుడు రాములు నేతృత్వంలో ఘనంగా

### టిజిఆర్ఎస్ఏ క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జనవరి 2 మన వార్త:**టీజీటీఏ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ రాములు నేతృత్వంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో గురువారం టిజిఆర్ఎస్ఏ (తెలంగాణ గవర్నమెంట్ రికగ్నైజ్డ్ సర్వీసెస్ అసోసియేషన్) ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్ మరియు డైరీలను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని ప్రముఖ అధికారులు హాజరై కార్యక్రమానికి విశేష ప్రాధాన్యం చేకూర్చారు.నిఈ కార్యక్రమంలో గౌరవ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి,అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) విజయేందర్ రెడ్డి మరియు జిల్లా రెవెన్యూ అధికారి హరి ప్రియ ముఖ్య అతిథులుగా పాల్గొని, వారి చేతుల మీదుగా టిజిఆర్ఎస్ఏ క్యాలెండర్ మరియు డైరీలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా టిజిఆర్ఎస్ఏ సంస్థ ఉపాధ్యాయులు మరియు ఉద్యోగుల సంక్షేమానికి చేస్తున్న సేవలను ప్రశంసించారు.నిఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా టిజిఆర్ఎస్ఏ అధ్యక్షుడు పృథ్వీ, జిల్లా జనరల్ సెక్రటరీ శ్రీ అంబటి సత్యనారాయణ, టిజిఆర్ఎస్ఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు వీరబాబు డిటి పాల్గొని సంఘ కార్యకలాపాలపై వివరించారు. ఉపాధ్యాయులు, ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారం, హక్కుల పరిరక్షణ, సంక్షేమ కార్యక్రమాల అమలులో టీజీరస టిజిఆర్ఎస్ఏ పోషిస్తున్న పాత్రను వారు వివరించారు.నిఅదేవిధంగా జిల్లాలోని టిజిఆర్ఎస్ఏ కార్యవర్గ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సంఘ ఐక్యత, ఉపాధ్యాయ సమాజ గౌరవం, వృత్తిపరమైన విలువలను కాపాడటమే టిజిఆర్ఎస్ఏ ప్రధాన లక్ష్యమని నాయకులు స్పష్టం చేశారు.నిఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఉపాధ్యాయులు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో టిజిఆర్ఎస్ఏ ముందుండి పనిచేస్తోందని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఉపాధ్యాయ సమాజానికి మేలు చేసే కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు, అవగాహన సదస్సులు నిర్వహిస్తూ సంస్థను మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు.నిఈ క్యాలెండర్ మరియు డైరీ ఉపాధ్యాయులు, ఉద్యోగులకు రోజువారీ పనుల్లో మార్గదర్శకంగా నిలవడంతో పాటు, టిజిఆర్ఎస్ఏ ఆశయాలను ప్రతి ఒక్కరికీ చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని కార్యక్రమంలో పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు.



## జవారిపేట వాగులో గుర్తుతెలియని మహిళ మృతదేహం గుర్తింపు..

**-ఫోటోల ఆధారంగా కుటుంబ సభ్యుల గుర్తింపు కేసు నమోదు చేసిన పోలీసులు...**

**ఇల్లంతకుంట,జనవరి 02 (మన వార్తా ప్రతినిధి):** ఇల్లంతకుంట మండలంలోని జవారిపేట గ్రామ శివారులోని వాగులో గుర్తుతెలియని మహిళ మృతదేహం ఉన్నట్లు ఆదివారం ఉదయం సమాచారం అందడంతో స్థానిక ఎస్సై సిరిసిల్ల అశోక్ సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు.మృతదేహం ఫోటోలను పోలీసులు సోషల్ మీడియాలో ప్రచురించగా,వాటిని చూసిన కరీంనగర్ పట్టణం రామ్‌నగర్‌కు చెందిన భోజ రాజ్ కుమార్ ఫోటోలలో ఉన్న మహిళ తన తల్లి అని గుర్తించి ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్‌లో దరఖాస్తు చేశారు.మృతురాలిని భోజ భారతి (60), భర్త ఎల్లయ్యగా గుర్తించారు.గత కొంతకాలంగా మృతురాలి మానసిక స్థితి సరిగా లేక కరీంనగర్‌లో చికిత్స పొందుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.గత 15 రోజులుగా చిన్న కుమారుడు భోజ మల్లికార్జున్ నివాసమైన గన్నేరువరం వద్ద ఉంటూ చికిత్స తీసుకుంటున్నట్లు వెల్లడించారు. గత నెల 28న ఉదయం 7.30 గంటల సమయంలో మానసిక స్థితి సరిగా లేక ఇంటి నుంచి వెళ్లిపోయిన మృతురాలి కోసం అప్పటి నుంచి కుటుంబ సభ్యులు చుట్టుపక్కల గ్రామాల్లో గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.మృతురాలి కుమారుడు భోజ రాజ్ కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని విచారణ చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



## వేధాద్రి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు ఎంపీ, ఎమ్మెల్యే కి ఆహ్వాన పత్రికలు అందజేత



**కల్వకుర్తి జనవరి 2 మన వార్తా ప్రతినిధి.** తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో 9,10,11, తేదీలలో జరిగే శ్రీ వేదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవలకు స్థానిక శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి ని, మరియు నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి కి ఆహ్వాన పత్రిక ఇచ్చి ఆహ్వానించిన వేదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయ ధర్మకర్త జి. శ్రీనివాసమూర్తి.అలాగే ఆయనతోపాటు మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకటరెడ్డి, పీసీసీ సభ్యులు ఆయిల్ శ్రీనివాస్ గౌడ్, నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఇంచార్జ్ ఏ. మధుసూదన్ రెడ్డి,తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోకూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ సింగల్ విండో చైర్మన్ ఏ.అంజయ్యగౌడ్,మాజీ ఉప సర్పంచ్ లు బి.నర్సింలు, ఎం.ఏ. అజీజ్ మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎం.డి ఆరిఫ్ నాయకులు ఎల్ మల్లేష్ వద్దే రాజు, పులిజాల విష్ణు, ఏ కిరణ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక దళారులకు ప్రభుత్వం చెక్...



**-ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు...**

**మెదక్ జనవరి 2( మన వార్త ప్రతినిధి)** ప్రజలకు సరసమైన ధరలకు ఇసుకను అందుబాటులోకి తీసుకురావడానికి సాండ్ బజార్ ఏర్పాటునినిఅక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయడం, సరసమైన ధరలకు ఇసుక అందించడం, మరియు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయడానికి సాండ్ బజార్ ప్రారంభించడం జరిగిందని మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు పేర్కొన్నారు. నిశుక్రవారం మెదక్ జిల్లా కేంద్రంలో ని మెదక్ నియోజకవర్గానికి సంబంధించిన సాండ్ బజార్ ను మెదక్ మార్కెట్ కమిటీ మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, తో కలిసి ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ప్రారంభించారునిమెదక్ సాండ్ బజార్ ఏర్పాటుపై ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.నిఈ సందర్భంగా మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ ని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు అవసరం అయ్యే ఇసుక సమస్య తీరినట్లేనన్నారు. టన్ను ఇసుక 12వందలు చెల్లించాలని, ఇసుక కావాల్సిన వారు 155242కి టోల్ ఫ్రీ నెంబర్ కి సంప్రదించాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.నిజిల్లా కలెక్టర్ రాహుల్రాజ్ మాట్లాడుతూ నిఅతి త్వరలో కమర్షియల్ ప్రైవేటు గవర్నమెంట్ పనులకు ఇసుక తీసుకోవచ్చు అన్నారు ఇసుక అందుబాటులోకి తీసుకు వస్తున్నట్లు తెలిపారు, ఈరోజు ఇందిరమ్మండ్ల కోసం నిఈ సాండ్ బజార్లో 1100 మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉందని, తెలిపారు నిఇందిరమ్మ ఇండ్లకు ఇసుక కోసం టన్ను దర 1200 రూపాయలు చొప్పున నాలుగు టన్నులు ట్రాక్టర్లకు ఇస్తామన్నారు ఇసుక అక్రమ రవాణాలకు అడ్డుకట్ట వేసేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామన్నారు నిమెట్రిక్ టన్ను1600 రూపాయలతో ప్రభుత్వ పనుల కోసం వెబ్సైట్లో అందుబాటులోకి తెస్తామన్నారు నిలబ్ధిదారులు బ్లాకులో 2000 రూపాయలు కొంటున్న ఇసుక సాండ్ బజార్లో కేవలం1200 రూపాయలకు మెట్రిక్ టన్ను దొరుకుతుందన్నారు ప్రతి ఒక్కరూ టీజీ సాండ్ వెబ్సైట్లో బుక్ చేసుకోవాలన్నారు .నిలక్ష రూపాయలు చేసే ఇసుక కేవలం 50 వేల రూపాయలకే సాండ్ బజార్లో దొరుకుతుందని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని కలెక్టర్ వివరించారు నిఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీవో రమాదేవి, ఏ.డి మైన్స్ సంజయ్ కుమార్, పిడి హౌసింగ్ మాణిక్యం తాసిల్దార్ లక్ష్మణ బాబు, మైనింగ్ ప్రాజెక్టు ఆఫీసర్ హరిబాబు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం విక్రయిస్తే: రూ. 1 లక్ష జరిమానా-సమాచారం ఇస్తే రూ.10 వేల బహుమతి

**-మైనర్లకు సిగరెట్లు అమ్మితే షాపులపై చర్యలు తప్పవు...**

**-గ్రామ సర్పంచ్ గట్టు సుశీల....**

**రామాయంపేట జనవరి2 (మన వార్త ప్రతినిధి)** రామాయంపేట మండలం రాయిలాపూర్ గ్రామంలో సర్పంచ్ గట్టు సుశీల అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన గ్రామసభలో గ్రామ అభివృద్ధి, నైతిక విలువల పరిరక్షణే ధ్యేయంగా పలు కీలక తీర్మానాలు చేశారు. గ్రామంలో అక్రమ మద్యం, గంజాయి విక్రయాలను పూర్తిగా నిషేధిస్తూ గ్రామస్తుల సమక్షంలో ఏకగ్రీవ నిర్ణయం తీసుకున్నారు. ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా మద్యం అమ్మకాలు జరిపితే రూ. 1 లక్ష జరిమానా విధించనున్నట్లు హెచ్చరించారు. అలాగే అక్రమ విక్రయాలపై సమాచారం అందించిన వారికి రూ. 10,000 నగదు పారితోషికం అందజేస్తామని, వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ప్రకటించారు. పాఠశాలలు, దేవాలయాలు, ఆసుపత్రుల వద్ద మద్యం సేవించడంపై కఠిన ఆంక్షలు విధించారు.యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, 18 ఏళ్లలోపు మైనర్లకు సిగరెట్లు అమ్మకూడదని, ఒకవేళ అమ్మితే సదరు దుకాణదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని సర్పంచ్ హెచ్చరించారు. యువత రాష్ డ్రైవింగ్, అతివేగంతో వాహనాలు నడిపితే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, గ్రామ వార్డు సభ్యులు గజం ప్రశాంత్, ఓర్పుల మహేష్, కొంతలపల్లి రాములు, కుంటి సునీత శంకర్, రొడ్డ మంజుల శ్రీశైలం, జిన్న మంజుల శ్రీనివాస్, కుంటి శ్రీనివాస్, మైదారి సిద్దిరాములు, జిన్న నాగమణి పాల్గొన్నారు. వీరితో పాటు హెల్త్ సెంటర్ సిబ్బంది సులోచన, లక్ష్మి, సిద్దిరామగౌడ్, శ్రీనివాస్, యాదగిరి, ఉపేందర్ మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ నిర్ణయాలకు మద్దతు తెలిపారు.




## వార్షిక రుణ లక్ష్యాల సాధనకు సమన్వయంతో కృషి చేయాలి



**-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్...**

**మంచిర్యాల, జనవరి 02 (మన వార్త ప్రతినిధి):** జిల్లా వార్షిక రుణ లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించేలా బ్యాంకర్లు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎజిఎం చేతన్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ ప్రశాంత్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ మేనేజర్ సురేష్ లతో కలిసి వివిధ బ్యాంకుల అధికారులతో రుణ లక్ష్యసాధనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఆర్థిక సంవత్సరంలో సెప్టెంబర్-2025 వరకు పంట రుణాలకు 2 వేల 541 కోట్ల రూపాయలు లక్ష్యం కాగా, 1 వేయి 45 కోట్ల రూపాయలు, వ్యవసాయ దీర్ఘకాలిక రుణాలకు గాను, 922 కోట్ల రూపాయలకు గాను, 323 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, వ్యవసాయ రంగానికి 4 వేల 322 కోట్ల రూపాయలు లక్ష్యం కాగా, 1 వేయి 572 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు 1 వేయి 105 కోట్ల రూపాయలు లక్ష్యం కాగా, 437 కోట్ల రూపాయలు, విద్యా రుణాలు 138 కోట్ల రూపాయలు లక్ష్యం 4.6 కోట్ల రూపాయలు, గృహనిర్మాణ రుణాల లక్ష్యం 269 కోట్ల రూపాయలకు గాను, 34 కోట్ల రూపాయలు, ప్రాధాన్యత రంగాల క్రింద 5 వేల 936 కోట్ల రూపాయలకు గాను, 2 వేల 81 కోట్ల రూపాయలు, ప్రాధాన్యేతర రంగాల క్రింద 1 వేయి 940 కోట్ల రూపాయలకు గాను, 1 వేయి 256 కోట్ల రూపాయలు సాధించడం జరిగిందని తెలిపారు. ముద్ర రుణాల క్రింద 11 వేల 272 మందికి 125 కోట్ల రూపాయలు అందించడం జరిగిందని, 9 వేల 315 స్వయం సహాయక సంఘాలకు గాను, 679 కోట్ల రూపాయలు లక్ష్యం కాగా, 380 కోట్ల రూపాయలు సాధించడం జరిగిందని తెలిపారు. ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం క్రింద 212 మంది లబ్దిదారులకు 2.07 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ప్రధానమంత్రి జన్ ధన్ పథకం క్రింద 3 లక్షల 15 వేల 486 మందికి ఖాతాలు తెరువడం జరిగిందని, ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన పథకం క్రింద 1 లక్షా 24 వేల 389 మందికి, ప్రధానమంత్రి సురక్షా భీమా యోజనలో 3 లక్షల 28 వేల 275 మందికి, అటల్ పెన్షన్ యోజన పథకం క్రింద 39 వేల 20 మంది నమోదు చేసుకున్నారని తెలిపారు. వ్యవసాయ సాగుకు సంబంధించి రుణాలు పొందిన రైతులు సకాలంలో తిరిగి చెల్లించి అవసరమైన నూతన రుణాలు పొందేలా అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. రుణ ప్రణాళిక లక్ష్యాలను సాధించే విధంగా బ్యాంక్ అధికారులు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, బ్యాంకుల మేనేజర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన అల్వాల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ భోగీశ్వరులు

**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా జనవరి 2 మన వార్త :** మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డిని క్యాంపు కార్యాలయంలో అల్వాల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ భోగీశ్వరులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీ సందర్భంగా మల్కాజ్‌గిరి నియోజకవర్గం, ముఖ్యంగా అల్వాల్ సర్కిల్ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, మౌలిక సదుపాయాల కల్పనపై సుదీర్ఘంగా చర్చ జరిగింది. నిఈ సమావేశంలో అల్వాల్ సర్కిల్‌లోని పారిశుధ్య నిర్వహణ, డ్రైనేజీ సమస్యలు, రహదారి అభివృద్ధి, త్రాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ, కాలనీల్లో మౌలిక వసతుల లోపాలు వంటి కీలక అంశాలను ఎమ్మెల్యే డిప్యూటీ కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలకు రోజువారీగా ఎదురవుతున్న ఇబ్బందులను వేగంగా పరిష్కరించే దిశగా అధికారులు మరింత చొరవ చూపాలని సూచించారు. నిప్రజా సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని, అభివృద్ధి పనుల అమలులో సంబంధిత శాఖల మధ్య సమన్వయం చాలా అవసరమని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం కేటాయించిన నిధులను సద్వినియోగం చేస్తూ, అభివృద్ధి పనులు నాణ్యతతో పూర్తయ్యేలా చూడాలని స్పష్టం చేశారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అధికారులు నిరంతరం పని చేయాలని ఈ సందర్భంగా హితవు పలికారు. నిఅదే విధంగా అల్వాల్ సర్కిల్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ పనులు, రహదారి మరమ్మతులు, పారిశుధ్య సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. నిఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ భోగీశ్వరులు మాట్లాడుతూ, మల్కాజ్‌గిరి నియోజకవర్గం, ముఖ్యంగా అల్వాల్ సర్కిల్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను గుర్తించి, వాటిని త్వరితగతిన పూర్తి చేయడానికి తగిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యేకి భరోసా ఇచ్చారు. ప్రజల సమస్యలపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టి, అవసరమైన చోట వెంటనే చర్యలు తీసుకుంటామని తెలిపారు. నిఈ భేటీ ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి పనుల వేగవంతానికి దోహదపడుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



## ఐరేణి శశికళను పరామర్శించిన ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ

-ధైర్యంగా ఉండాలని భరోసా...



**రామయంపేట జనవరి 2 ( మన వార్త ప్రతినిధి)** బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రామాయంపేట మున్సిపాలిటీ మాజీ వార్డు సభ్యురాలు ఐరేణి శశికళను ఆస్పత్రి చైర్మన్,నందమూరి బాలకృష్ణ శుక్రవారం పరామర్శించారు. శశికళ ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్న ఆయన, అందుతున్న వైద్య సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం బాధితురాలితో మాట్లాడి, వ్యాధి పట్ల ఎవరూ ఆందోళన చెందవద్దని, మనోధైర్యంతో ఉంటే త్వరగా కోలుకోవచ్చని భరోసా ఇచ్చారు. నిఆమెకు మెరుగైన వైద్యం అందించాలని ఆస్పత్రి సిబ్బందికి ఈ సందర్భంగా బాలకృష్ణ ఆదేశాలు జారీ చేశారు. శశికళ త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని ఆయన ఆకాంక్షించారు. ఆస్పత్రి చైర్మన్ హోదాలో స్వయంగా బాలకృష్ణ వచ్చి తమ కుటుంబ సభ్యురాలిని పరామర్శించి ధైర్యం చెప్పడం పట్ల శశికళ కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## గజ్వేల్ నుండి శబరిమలై బయలుదేరిన అయ్యప్ప స్వాములు

**గజ్వేల్ జనవరి 02 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ అయ్యప్ప స్వామి ఆలయం నుండి శుక్రవారం శబరిమలై అయ్యప్ప స్వామి ఆలయానికి బయలుదేరిన అయ్యప్ప స్వాములు ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు నందబాల శర్మ, ఆలయ కమిటీ చైర్మన్ ఎర్రం శ్రీనివాస్ గురుస్వామి మాట్లాడుతూ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి కరుణ కటాక్షాలతో అందరూ బాగుండాలని కోరుకుంటూ, అయ్యప్ప స్వామిని దర్శించిన కొలిచిన, పుణ్యం లభిస్తుందని అయ్యప్ప మాల ధారణ శ్రేష్టమని సర్వపాపాలు తొలగిపోయి అష్టైశ్వర్యాలు చేకూరుతాయని 41 రోజులు కఠోరమైన దీక్షతో అయ్యప్ప స్వాములు శబరిమలై చేరుకొని స్వామివారిని దర్శించుకుని రావడం ఒక పవిత్ర కార్యక్రమమని గజ్వేల్ నుండి శబరిమలై క్షేమంగా చేరుకొని లాభంగా తిరిగి రావాలని కోరుకుంటూ ప్రతి ఒక్కరు దైవభక్తి కలిగి ఉండాలని, దైవ నామస్మరణతోనే మానవ జీవితానికి ముక్తి కలుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో నాచారం దేవస్థానం డైరెక్టర్ జగ్గయ్యగారి శేఖర్, పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షుడు దుర్గాప్రసాద్ స్వామి, కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ, ఆలయ కమిటీ ఉపాధ్యక్షుడు లగిశెట్టి దుర్గం స్వామి, ప్రధాన కార్యదర్శి రవీందర్,కోశాధికారి నారాయణ రెడ్డి,దేవానంద స్వామి, కేదార్ స్వామి, ఆంజనేయులు స్వామి, కరుణాకర్ రెడ్డి స్వామి, గందె రమేష్,సంతోష్, అయ్యప్ప ఆలయ కమిటీ సభ్యులు, అయ్యప్ప స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు,



## ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలి

**మంచిర్యాల, జనవరి 02 (మన వార్త ప్రతినిధి):** ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా రవాణా శాఖ అధికారి రంజిత్ రెడ్డి ప్రకటనలో తెలిపారు. రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా ప్రచార రథం ఏర్పాటు చేసి శుక్రవారం జిల్లా రవాణా శాఖ కార్యాలయం నుండి జెండా ఊపి ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ వాహనం ద్వారా రోడ్డు భద్రత నిబంధనలు, అనుసరించవలసిన పద్ధతులపై వాహన చోదకులు, యజమానులు, పాదచారులకు అవగాహన కల్పిస్తూ, నెల రోజుల పాటు జిల్లాలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, రోడ్డు భద్రతపై పాటల ద్వారా ప్రజలను చైతన్య పరుస్తూ, కరపత్రాలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని జైపూర్, హాజీపూర్ మండలాలలో అన్ని పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు, సిబ్బందికి, విద్యార్థుల తల్లిదండ్రులకు నిబంధనలపై అవగాహన కల్పించి వారిచే ప్రతిజ్ఞ చేయించడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర రవాణా శాఖ ఆదేశాల మేరకు జిల్లాలోని ఇందారం ఎక్స్ రోడ్ వద్ద సీట్ బెల్ట్ ధరించని వాహనదారులకు, బ్లాక్ ఫిల్మ్ ఉన్నవాటికి, నంబర్ ప్లేట్ సరిగా లేని వాహనాలకు జరిమానా విధిస్తూ, వాటి ప్రాముఖ్యత పై వాహన చోదకులకు, యజమానులకు అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. ప్రత్యేక తనిఖీలలో భాగంగా దాదాపు 300 లకు పైగా మోటార్ కారు వాహన చోదకులు, యజమానులకు అవగాహన కల్పించడంతో పాటు 22 వాహనాలకు జరిమానా విధించడం జరిగిందని తెలిపారు. ప్రతి ఒక్కరూ రహదారి ప్రయాణ నియమాలు పాటించాలని, ఎట్టి పరిస్థితులలో నిబంధనలను ఉల్లంఘించకూడదని తెలిపారు. 18 సంవత్సరాల లోపు వారు, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారు, మద్యం సేవించి, మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడపకూడదని తెలిపారు. ఈ కార్యక్రమాలలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు, రవాణా శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారని తెలిపారు.

## హెల్మెట్ ధరించిన వాహనదారులకు పుష్పగుచ్ఛం అందజేసిన పోలీసులు...




**నిజాంపేట జనవరి 2 ( మన వార్త ప్రతినిధి)** రోడ్డు భద్రత మాస ఉత్సవాలలో భాగంగా నిజాంపేట పోలీసులు వినూత్న ఆలోచనతో హెల్మెట్ ధరించిన వాహనదారులకు ఎస్ఐ రాజేష్ పువ్వులను అభినందించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రోడ్డు భద్రత మాస ఉత్సవాలు సందర్భంగా జిల్లా ఎస్పీ, డీఎస్పీ ఆదేశాల మేరకు రోడ్డు భద్రత నియమాలపై ప్రత్యేక దృష్టి సారించిందని తప్పకుండా వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలను పాటించాలన్నారు. వాహనదారులు తప్పకుండా ఆర్సి,లైసెన్స్,ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని అలాగే ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలన్నారు. హెల్మెట్ ధరించలేని వారికి గతంలో ఫైన్లు విధించేవారిమని పూలు ఇస్తే వాహనదారులు మారుతారేమోనని ఈ ఆలోచన చేశామన్నారు. పువ్వునిచ్చి రోడ్డు భద్రత నియమాలు సూచ తప్పకుండా పాటించాలన్నారు. లేని పక్షంలో కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మురళీధర్, పరశురాములు గౌడ్, కానిస్టేబుల్ విజయ్,హరీష్, మహేశ్,ఏగొండ,తదితరులు ఉన్నారు.

## గజ్వేల్ లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ సమావేశం



**గజ్వేల్ జనవరి 02 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో శుక్రవారం తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్‌చార్జ్ జ్యోతి పండాల్ సిద్దిపేట జిల్లా సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు పి.నర్సింగ్ మాట్లాడుతూ పార్టీ స్థాపించి కేవలం 100 రోజులు పూర్తి చేసుకుందని ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికల్లో పలువురు సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు గెలుపొందడం పార్టీపై ప్రజల నమ్మకానికి నిదర్శనమన్నారు. నిరాబోయే మున్సిపల్ ఎన్నికలలో, ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికలలో అన్ని స్థానాల్లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ అభ్యర్థులు పోటీ చేస్తారు అని అన్నారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో పార్టీ కమిటీలను బలోపేతం చేస్తూ క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలపై నిరంతర పోరాటం కొనసాగిస్తామని. అన్నారు,నిబీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలు, బడుగు బలహీన వర్గాలకు రాజకీయాల్లో నిజమైన ప్రాతినిధ్యం, అధికారంలో భాగస్వామ్యం కల్పించడమే తీన్మార్ మల్లన్న లక్ష్యమని సామాజిక వర్గాలకు రాజ్యాధికారం సాధించాలన్న ఉద్యమానికి ప్రజలు మద్దతు ఇచ్చి అండగా నిలవాలని కోరారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి శాదుల్ల, యువజన విభాగం అధ్యక్షులు అశోక్, అనిల్, శ్రీనివాస్, అజీజ్ పాషా, సంపత్ కుమార్, పరశురాం, మహిళా అధ్యక్షురాలు శ్వేత, రేణుక , రాజు, పోచయ్య, రాములు, కిషన్, వెంకటేష్, సురేందర్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్.కే. పురం ఆర్ఓబి ఫ్లైఓవర్ సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డి



-కలిసిన మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి...

-ప్రజల ఇబ్బందులు లేకుండా రీ అలైన్‌మెంట్‌కు ఆదేశాలు...


**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా జనవరి 2 మన వార్త:**మల్కాజ్‌గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి అసెంబ్లీలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు అనుముల రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మల్కాజ్‌గిరి నియోజకవర్గం నేరేడ్మెట్ డివిజన్ పరిధిలోని ఆర్.కే.పురం (ఆర్ఓబి) ఫ్లైఓవర్ నిర్మాణానికి సంబంధించిన ప్రజల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. నిఫ్లైఓవర్ నిర్మాణం కారణంగా స్థానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రీ□అలైన్‌మెంట్ చేయాలని, అలాగే ఫ్లైఓవర్ నిర్మాణంలో ఇండ్లు కోల్పోయే అర్హులైన పేద ప్రజలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కేటాయించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి వినతి పత్రం సమర్పించారు. నిఈ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి, తక్షణమే జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ కి అవసరమైన ఆదేశాలు జారీ చేశారు. ఫ్లైఓవర్ నిర్మాణం వల్ల ప్రజల ఇళ్లు, దుకాణాలకు నష్టం కలగకుండా పూర్తి స్థాయిలో పరిశీలన చేయాలని స్పష్టంగా ఆదేశించారు. నిఫ్లైఓవర్ నిర్మాణం కారణంగా ఇండ్లు, దుకాణాలు కోల్పోయే ప్రమాదంలో ఉన్న ఆర్.కే.పురం ఆఫీసర్స్ కాలనీ వాసులు, అలాగే పల్లవి విల్లా అపార్ట్‌మెంట్ కమిటీ సభ్యులు ఇటీవల ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసి, తమ నివాసాలకు నష్టం కలగకుండా ఫ్లైఓవర్‌ను రీ□డిజైన్ చేయాలని విజ్ఞప్తి చేసిన విషయం తెలిసిందే. ఈ సమస్యను వెంటనే సీఎం దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే చొరవపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నిఈ అంశంపై స్పందించిన ముఖ్యమంత్రి పూర్తిస్థాయి సర్వే నిర్వహించి, ఇండ్లు, దుకాణాలకు ఎలాంటి నష్టం కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని జీహెచ్ఎంసీ కమిషనర్‌కు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఫ్లైఓవర్ డిజైన్ పూర్తిగా ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని రూపొందించాలని సూచించారు. నిఅదేవిధంగా ఆర్.కే.పురం ఆర్మీ స్కూల్ నుండి మిలిటరీ హాస్పిటల్ సమీపం వరకు ఆర్మీ భూమిలో రోడ్డును వెడల్పు చేసి ఫ్లైఓవర్‌ను పొడిగించే అంశాన్ని అన్ని కోణాల్లో సవివరంగా పరిశీలించాలని అధికారులను సీఎం ఆదేశించారు. దీర్ఘకాలిక ప్రయోజనం కలిగేలా, ట్రాఫిక్ సమస్యలు పూర్తిగా పరిష్కారమయ్యే విధంగా సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. నిఫ్లైఓవర్ నిర్మాణంలో భాగంగా ఇండ్లు కోల్పోయే నిర్వాసితులకు న్యాయమైన పరిహారం అందేలా పూర్తి స్థాయిలో కృషి చేస్తానని, అలాగే అర్హులైన పేద ప్రజలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కేటాయించేలా ప్రభుత్వం ద్వారా చర్యలు తీసుకునేలా తన వంతు ప్రయత్నం కొనసాగిస్తానని మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి స్పష్టం చేశారు. నిఇదే సందర్భంలో, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అసెంబ్లీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రెవెన్యూ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కూడా మర్యాదపూర్వకంగా కలిశారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని వల్లభ్‌నగర్ బేగంపేట్ నుంచి అల్వాల్ మండలానికి మార్చాలని ఆయన విజ్ఞప్తి చేయగా, మంత్రి వర్యులు సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. నిప్రజా సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చొరవ, ప్రభుత్వ స్థాయిలో వేగవంతమైన చర్యలు తీసుకోవడంపై మల్కాజ్‌గిరి నియోజకవర్గ ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

## జీవాలకు నట్టల మందును తప్పనిసరిగా వేయించాలి : రాష్ట్ర సర్పంచ్ల సంఘం అధ్యక్షులు ఆశాదీప్ రెడ్డి



**కల్వకుర్తి జనవరి 2 మన వార్తా ప్రతినిధి** కల్వకుర్తి మండలంలోని తాండ్ర గ్రామంలో పశు వైద్య, సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నటల నివారణ కార్యక్రమాన్నినిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సర్పంచ్ ఆశాదీప్ రెడ్డి, పలు జీవాలకు నట్టల నివారణ ద్రావణాన్నివేసికార్యక్రమాన్నిప్రారంభించారు. ఈసందర్భంగా సర్పంచ్ ఆశాదీప్ రెడ్డి మాట్లాడుతూ. గ్రామంలోని గొర్ల మేకల కాపరులు తమ జీవాలకు తప్పకుండా నట్టల నివారణ ద్రావణాన్ని వేయించుకోవాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని గొర్ల మేకల కాపరులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి వెటర్నరీ డాక్టర్ నాగరాజు, వార్డు సభ్యులు రామస్వామి, హరీష్, సిబ్బంది జె వి ఓ రాజు, ఆంజనేయులు జంగయ్య బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## వరుకోలు గ్రామ నూతన పాలకవర్గాన్ని సన్మానించిన



-కోహెడ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని నిర్మల జయరాజు...

**కోహెడ జనవరి 02 ( మన వార్త రిపోర్ట్)** ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలోని వరుకోలు గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన సుధగోని దేవరాజు, ఉపసర్పంచ్ ఆలేటి కృష్ణారెడ్డి, వార్డు సభ్యులను శుక్రవారం కోహెడ మండల మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని నిర్మల జయరాజు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా గ్రామ అభివృద్ధికి పాటుపడాలని సూచిస్తూ తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ బాబు గ్రామపంచాయతీ సిబ్బంది ఆశా వర్కర్లు తదితరులు ఉన్నారు..

# దుబ్బాక మండలం లచ్చపేట గ్రామంలో

## తెలంగాణ మెడల్ స్కూల్,జూనియర్ కళాశాలనునిఆకస్మిక తనిఖీ



**-జిల్లా కలెక్టర్ కె హైమావతి...**

**సిద్దిపేట జిల్లా, జనవరి 2,( మన వార్త ప్రతినిధి)** దుబ్బాక మండలం లచ్చపేట గ్రామంలోని తెలంగాణ మెడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజన ప్రక్రియనుక్షేత్రస్థాయిలో పరిశీలించారు.నివంట గదిలో అన్నం, వంకాయ కూర, పప్పు చారు, గుడ్డు వండినట్లుగా వంట సిబ్బంది తెలపగా అన్నింటిని తనికి చేశారు. పప్పు చారు నాణ్యతగా లేదని కూర అందరికీ సరిపోతదా అని వంట సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. హాజరైన 373 మంది విద్యారులకు సరిపడినంత వండాలి స్టాక్ రిజిస్టర్ వెరిఫై చేశారు. రోజు వారిగా విద్యార్థుల హాజరు ప్రకారం స్టాక్ రిజిస్టర్ రాయకుండా ఏదో మొక్కుబడిగా రాసినట్లుగా గమనించి ప్రిన్సిపల్ పైన మండిపడ్డారు. విద్యార్థుల పౌష్టికాహారం అందించకుండా మీకు నచ్చిన విధంగా వంట చేసి విద్యార్థులకు పెడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. స్వయంగా విద్యార్థులకు కూర వడ్డించారు. కామన్ డైట్ మెనూ పాటిస్తూ కొలత ప్రకారం ప్రతి విద్యార్థికి ఆహారం సరిపోయే విధంగా రుచికరంగా వండాలని ప్రిన్సిపల్ మరియు వంట సిబ్బందిని ఆదేశించారు. స్టాక్ రిజిస్టర్ సరిగ్గా రాయనందున, ఆహార పదార్థాలు విద్యార్థులకు సరిపడినంత వండలేదని ప్రిన్సిపల్ బుచ్చిబాబు పై యాక్షన్ తీసుకోవాలని డిఈఓ కీ ఫోన్ ద్వారా ఆదేశించారు.తెలంగాణ మెడల్ స్కూల్ జూనియర్ కళాశాల పక్కన గల ఆదర్శ పాఠశాల బాలికల వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కామన్ డైట్ మెనూ ప్రకారం వండలేదని వంట సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మెను ప్రకారం పెట్టకుండా ఏం చేస్తున్నావ్ అంటూ హాస్టల్ వార్డెన్ కవిత పైన మండిపడ్డారు. ఉదయం టిఫిన్ మొదలు కోని రాత్రి భోజనం వరకు ప్రభుత్వం అందించిన మెనూ ప్రకారం వండాలని మీ ఇష్టానుసారంగా వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరించారు. వసతి గృహ ప్రాంగణం మొత్తం కలియ తిరిగారు. కామన్ డైట్ మెనూ పాటించకుండా, ఆహారం నాణ్యతగా లేదని,వంట గది లోపల బయట జిడ్డు జిడ్డుగా ఉన్నందున హాస్టల్ వార్డెన్ నుండి వంట సిబ్బందిపైన కఠిన చర్యలు తీసుకోవాలని డీఈఓ కు ఫోన్ ద్వారా ఆదేశించారు. విద్యార్థులతో మాట్లాడారు వసతి గృహంలోని పలు సమస్యల టాయిలెట్స్ క్లీనింగ్, గదులలో మైనర్ రిపేర్లు చేయించాలనీ పలు ఇతరత్ర విషయాలు కలెక్టర్ కి తెలపగా అన్నింటికి సానుకూలంగా స్పందించారు. ఏంఈఓ వస్తాడని మీకు కావలసిన అన్ని నమోదు చేసుకుని అన్ని సదుపాయాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు.నిఅనంతరం మండలంలోని రామక్కపేట గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. అటెండెన్స్, ఓపి రిజిస్టర్ వెరిఫై చేశారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు ఓపికగా మెరుగని వైద్యం అందించాలని మెడికల్ ఆఫీసర్ ను ఆదేశించారు. రోజు బలవర్ధకమైన ఆహారం తీసుకోవాలని ప్రభుత్వ ఆసుపత్రిలోనే వైద్యం చేయించుకోవాలని రోగులకు సూచించారు.

## నంది కంటి శ్రీధర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నాయకులు

**-అల్వాల్ సర్కిల్‌లో ఘనంగా శుభాకాంక్షల కార్యక్రమం...**

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జనవరి 2 మన వార్త:**అల్వాల్ సర్కిల్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకుడు, ఎంబీసీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నంది కంటి శ్రీధర్ ని నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.నిఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, సామాజిక సేవలో గౌరవ డాక్టరేట్ గ్రహీత డాక్టర్ నర్ల సురేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతోందని తెలిపారు. పేదల అభ్యున్నతి కోసం పార్టీ నిరంతరం కృషి చేస్తోందని, ప్రతిరోజూ ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలను తెలుసుకొని, ముఖ్యంగా మౌలిక వసతులకు సంబంధించిన సమస్యలను ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి ప్రయత్నాలు చేస్తున్నామని వెల్లడించారు.నిఅలాగే పార్టీని మరింత బలోపేతం చేయడంలో ప్రతి నాయకుడు, కార్యకర్త తన వంతు బాధ్యతగా సూచనలు, సహకారం అందించాలని డాక్టర్ నర్ల సురేష్ కోరారు. సమిష్టి కృషితోనే పార్టీని ప్రజల్లో మరింత బలంగా నిలపవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు.నిఈ సందర్భంగా నంది కంటి శ్రీధర్ మాట్లాడుతూ, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా పార్టీ ఆశయాలకు అనుగుణంగా ప్రజా సేవలో ముందుండి పనిచేస్తానని హామీ ఇచ్చారు.నిఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బొబ్బిలి మధుసూదన్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, శ్రీనివాస్, సులోచన, రమేష్, సరిత, వర్షా, శంకర్ రెడ్డి, విజయ్, శారద, వంశీ, వీరయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.నిఈ శుభాకాంక్షల కార్యక్రమం అల్వాల్ సర్కిల్‌లో బీఆర్ఎస్ పార్టీ ఐక్యతను, నాయకుల మధ్య స్నేహపూర్వక వాతావరణాన్ని ప్రతిబింబిస్తూ ఉత్సాహంగా కొనసాగింది.



## మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జనవరి 2 మన వార్త:**నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ని శామీర్‌పేటలోని ఆయన నివాసంలో చింతల మాణిక్య రెడ్డి, శ్రీనివాస్ వర్మ, సూర్య తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.నిఈ సందర్భంగా నాయకులు ఈటల రాజేందర్ కి పుష్పగుచ్ఛాలు అందజేసి, నూతన సంవత్సరంలో మరింత ఆరోగ్యం, ఆయురారోగ్యాలు, ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న ఈటల రాజేందర్ సేవలు ప్రశంసనీయమని వారు పేర్కొన్నారు.నిఈ సందర్భంగా ఈటల రాజేందర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆశీర్వాదంతో మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తానని తెలిపారు.నిఈ శుభాకాంక్షల కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో సాదాసీదాగా, ఆత్మీయంగా కొనసాగింది.

## ముఖ్యమంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు..




**జమ్మికుంట, జనవరి 02( మన వార్త ప్రతినిధి):**తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పీసీసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ లకు కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గ పరిస్థితులపై సీ ఏం ఆరా తీశారు.అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి నాయకత్వంలో రాయల్ ఎన్‌క్లేవ్ అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనుల పరిశీలన



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జనవరి 2 మన వార్త:**డైనమిక్ మరియు విజనరీ నాయకత్వానికి ప్రతీకగా నిలుస్తున్న మల్కాజ్‌గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి నాయకత్వంలో రాయల్ ఎన్‌క్లేవ్‌లో చేపట్టనున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ప్రాజెక్టు పనులు ముందుకు సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో నేడు హెచ్ఎంఎస్‌డబ్ల్యూఎస్‌బీ విభాగం మేనేజర్ సుజయ్ పరిశీలన నిర్వహించి, డ్రైనేజీ పనులకు సంబంధించి కొలతలు తీసుకున్నారు.నిఈ పరిశీలన కార్యక్రమం టీఆర్ఎస్ నాయకుడు ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. కాలనీలో నెలకొన్న డ్రైనేజీ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు అవసరమైన సాంకేతిక అంశాలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. డ్రైనేజీ లైన్ రూపకల్పన, లోతు, కనెక్షన్ల ఏర్పాటు తదితర అంశాలపై సుజయ్ సిబ్బందితో చర్చించారు.నిఈ సందర్భంగా టీఆర్ఎస్ నాయకుడు ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చొరవతోనే రాయల్ ఎన్‌క్లేవ్ వాసుల దీర్ఘకాలిక సమస్యకు పరిష్కారం దిశగా అడుగులు పడుతున్నాయని తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా, నాణ్యమైన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు.నికాలనీ వాసులు కూడా ఈ సందర్భంగా ఎమ్మెల్యే కి,సంబంధిత అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్నాళ్లుగానో ఎదుర్కొంటున్న డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి నాయకత్వంలో చేపడుతున్న చర్యలు స్థానికంగా ప్రశంసలు అందుకుంటున్నాయి.

## హుస్నాబాద్ మున్సిపల్ కౌన్సిల్ కార్యాలయంలో కోహెడ, మండలాలో పలు అభివృద్ధి కార్యక్రమాలపై సమావేశం...

**-ఆయా మండల అధికారులతో జిల్లా కలెక్టర్ కె. హైమావతి సమీక్ష సమావేశం...**



**సిద్దిపేట జిల్లా,జనవరి 2,( మన వార్త ప్రతినిధి)** శుక్రవారం హుస్నాబాద్ మున్సిపల్ కౌన్సిల్ కార్యాలయంలో హుస్నాబాద్ నియోజకవర్గం హుస్నాబాద్, కోహెడ, అక్కన్నపేట మండలాలో చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలపైన ఆయా మండల అధికారులతో జిల్లా కలెక్టర్ కె. హైమావతి సమీక్ష సమావేశం ఆర్డీవో రామ్మూర్తి, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య లతో కలిసి సమీక్ష నిర్వహించారు.ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.నినియోజకవర్గం లో పంచాయతీ రాజ్ శాఖల లో చేపడుతున్న ఏంజిఎన్ఆర్ఈజీఎస్ సీసీ రోడ్, బి టి రోడ్, హెల్త్ సబ్ సెంటర్, అంగన్వాడి టాయిలెట్స్, ప్రైమరీ హెల్త్ సెంటర్ రిపైర్, కాంపౌండ్ వాల్ నిర్మాణం, కింద సీసీ రోడ్స్, జీపి బిల్డింగ్, అంగన్వాడి సెంటర్స్, వివిధ రహదారుల నిర్మాణంలో ఉన్నవి పూర్తి చెయ్యాలని అలాగే పనులు మొదలు కానివి ప్రారంభించాలని నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ కాంట్రాక్టర్ లు వేగంగా పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 15వ ఆర్థిక సంఘం కింద చేపట్టిన పి ఎచ్ సి ల మేజర్ మైనర్ రిపేర్లు వేగంగా పూర్తి చెయ్యాలి.నిఆర్ అండ్ బి శాఖ అధికారులు చేస్తున్న రోడ్ నిర్మాణాలు పూర్తి చెయ్యాలి. హుస్నాబాద్ నుండి కొత్తపల్లి నాలుగు వరసల రోడ్ నిర్మాణంలో ఎలక్ట్రిసిటీ స్తంభాలు, చెట్లు నరకడం తొలగించడం పనులు పలు శాఖల సమన్వయంతో పూర్తి చేసి రోడ్ నిర్మాణ పనులు మొదలవ్వాలి ఆదేశించారు.మున్సిపల్ లో జంక్షన్ డెవలప్మెంట్, ఎల్లమ్మచెరువు వెళ్ళేందుకు రోడ్ నిర్మాణం, అర్చులు, సుందరీకరణ పనులు ఇతరత్ర పనులు నిర్ణిత కాలం లో పూర్తి చేయాలని ఆదేశించారు.నినేషనల్ హైవే సిద్దిపేట-ఎల్కతుర్తి 85% రోడ్ పనులు పూర్తి చేశామని పందిళ్ళ టోల్ ప్లాజా నిర్మాణం, బస్వాపూర్ ఫారెస్ట్ క్లియరెన్స్ చేసుకుని రోడ్ నిర్మాణం, రోడ్ వెంబడి గల పలు విగ్రహాల తొలగింపుకు ఆయా గ్రామాల సర్పంచ్, సెక్రటరీ లను కలిసి అందరి సమక్షంలో రోడ్లపై నుండి తొలగించేందుకు చర్యలు తీసుకోవాలి.నివిద్యుత్ శాఖ ఆయా గ్రామంలో నిర్మాణంలో ఉన్న విద్యుత్ ఉప కేంద్రాల నిర్మాణం పూర్తి చెయ్యాలని తెలిపారు.నిగౌరవేల్లి ఆర్ అండ్ ఆర్ కాలనీలో చేపడుతున్న మిషన్ భగీరథ పనులు నిర్ణిత కాల వ్యవధిలో పూర్తి చేయాలని ఆదేశించారు.నిఆయిల్ ఫామ్ సాగు గూర్చి మీకు ఇచ్చిన టార్గెట్ ను తప్పనిసరిగా పూర్తి చెయ్యాలని ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో రైతులతో సమావేశాలు నిర్వహించి ఆయిల్ ఫామ్ సాగు చేసేలా ప్రోత్సహించాలని తెలిపారు.

## రెడ్డి ఎన్‌క్లేవ్‌లో సీసీ రోడ్డు, పార్క్ అభివృద్ధి పనుల పరిశీలన



**-కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి...**

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జనవరి 2 మన వార్త:**ఆల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, రెడ్డి ఎన్‌క్లేవ్‌ను సందర్శించి, లేన్ నెం.8లో కొనసాగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులు అలాగే పార్క్ సుందరీకరణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ పరిశీలనలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.నిఈ కార్యక్రమంలో డీఈ ప్రశాంతి, చందు, సాజిద్, యాదగిరి గౌడ్ తదితరులు కార్పొరేటర్‌తో కలిసి పాల్గొన్నారు. సీసీ రోడ్డు పనుల నాణ్యత, వేగం, పార్క్ అభివృద్ధికి చేపడుతున్న చర్యలపై అధికారులతో కార్పొరేటర్ సమీక్షించారు.నిఈ సందర్భంగా కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, కాలనీ వాసులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా పార్క్ అభివృద్ధి పనులను తక్షణమే పూర్తి చేయాలని, తద్వారా కాలనీ నివాసితులు పార్క్‌ను వినియోగించుకునే అవకాశం కలగాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.నికాలనీ ప్రజలు కూడా ఈ సందర్భంగా కార్పొరేటర్ కి తమ సమస్యలను వివరించారు. అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నందుకు సంతృప్తి వ్యక్తం చేస్తూ, మిగిలిన పనులు కూడా త్వరగా పూర్తి చేయాలని కోరారు.ప్రజల అవసరాలను గుర్తించి, క్షేత్రస్థాయిలో పరిశీలనలు నిర్వహిస్తూ అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్తున్న కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి చొరవకు స్థానికులు ప్రశంసలు వ్యక్తం చేస్తున్నారు.

## ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు తప్పకుండా పాటించాలి



**-చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వకూడదు...**

**-సిద్దిపేట మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శంకర్ నారాయణ...**

**సిద్దిపేట జిల్లా, జనవరి 2,( మన వార్త ప్రతినిధి)** ప్రతి వాహనదారుడు తప్పకుండా రోడ్డు నిబంధనలు పాటించాలని సిద్దిపేట మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శంకర్ నారాయణ అన్నారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం సిద్దిపేట పట్టణంలోని పలు ప్రధాన కూడళ్ల వద్ద వాహనదారులకు రహదారి భద్రత నిబంధనల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ శంకర్ నారాయణ మాట్లాడుతూ నిబంధనలు పాటించకపోవడంతోనే అధిక ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని సూచించారు.ప్రతి ఒక్కరూ వాహనాలు నడిపే సమయంలో సీటు బెల్టు తప్పకుండా,నిబిగించుకోవాలన్నారువాహనాలకు సంబంధించిన పూర్తి డాక్యుమెంట్లను కలిగి ఉండాలన్నారు. ఈ సందర్భంగా సీటు బెల్టు ధరించి వాహనాలు నడుపుతున్న వాళ్ల కి గులాబీ పువ్వులు ఇచ్చి అభినందనలు తెలిపారు. నిబంధనలు పాటించని వాళ్ల కి జరిమానాలు విధించినట్లు తెలిపారు.నిఈ మాసోత్సవల్లో ఏఎంవిఐ శ్రీకాంత్ రెడ్డి, ఏవో నజీర్, సిబ్బంది ఉన్నారు.

## రోడ్డు భద్రతపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి...



**-ఎస్సై నారాయణ గౌడ్...**

**చిన్నశంకరంపేట, జనవరి 2 ( మన వార్త ప్రతినిధి)** రోడ్డు భద్రతపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని, రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్బంగా రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఎస్సై నారాయణ గౌడ్ తెలిపారు. పోలీస్ స్టేషన్ కార్యాలయ సమీపం మెదక్ చేగుంట రహదారి పై రోడ్డు భద్రత అవగాహన మాసోత్సవాల సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నివారించాలనే ఉద్దేశంతో జనవరి 1 నుంచి 31 వరకు రాష్ట్ర ప్రభుత్వం రోడ్డు భద్రత అవగాహన మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించి, రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని వాహన చోదకులకు సూచించారు. బైకు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనాలకు సంబంధించిన లైసెన్సులు, ఇన్సూరెన్సులు కలిగి ఉండాలని సూచించారు. రోడ్డు భద్రత ప్రాముఖ్యతపై వాహనదారులకు వివరించి, గులాబీ పూలను అందజేశారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## డిప్యూటీ రేంజ్ అధికారుల క్వార్టర్లకు స్థల కేటాయింపు



**-పత్రాలు అందజేసిన తహశీల్దార్ రజని కుమారి...**

**రామాయంపేట, జనవరి 3 (మన వార్త ప్రతినిధి)** రామాయంపేట మండల కేంద్రంలో అటవీ శాఖ కార్యాలయ డిప్యూటీ రేంజ్ అధికారుల (ఇ=వా) క్వార్టర్స్ నిర్మాణానికి సంబంధించి రెవెన్యూ అధికారులు శుక్రవారం స్థల పరిశీలన నిర్వహించారు. గ్రామ శివారులోని సర్వే నంబర్ 1466 లో ప్రభుత్వం అధికారుల నివాస గృహాల కోసం మూడు గుంటల భూమిని రెవెన్యూ యంత్రాంగం కేటాయించింది. ఈ మేరకు తహశీల్దార్ రజనీకుమారి, ఆర్ఐ గౌస్ ఉద్దీన్‌తో కలిసి క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి, హద్దులను నిర్ణయించారు. అనంతరం ఈ స్థలానికి సంబంధించిన అధికారిక పత్రాలను అటవీ శాఖ అధికారి విద్యాసాగర్‌కు అందజేశారు.

## కార్మికులకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం

**-హెచ్ఎంఎస్ జనరల్ సెక్రటరీ రియాజ్ అహ్మద్...**



**మందమర్రి, జనవరి 02 (మన వార్త ప్రతినిధి):** సింగరేణి కార్మికులకు ఎల్లప్పుడు అండగా ఉంటామని హెచ్ఎంఎస్ జనరల్ సెక్రటరీ రియాజ్ అహ్మద్ తెలిపారు. శుక్రవారం ఏరియాలోని కేకే ఓసీపీ లో హెచ్ఎంఎస్ యూనియన్ ఆధ్వర్యంలో ద్వారా సమావేశం నిర్వహించారు. హెచ్ఎంఎస్ ఏరియా ఉపాధ్యక్షులు బెడ్డల విజయ్ కుమార్ కేకే ఓసీపీ లో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి జేబీసీసీఐ సభ్యులు హెచ్ఎంఎస్ జనరల్ సెక్రటరీ రియాజ్ అహ్మద్ హాజరై, జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హెచ్ఎంఎస్ యూనియన్ లో పలువురు కార్మికులు చేరారు. అనంతరం మాట్లాడుతూ, రియాజ్ అహ్మద్ ఏరియా లోని కార్మికులకు అండగా ఉంటామని, కేకే ఓసీపీ లోని కార్మికులకు హెచ్ఆర్ఏ వచ్చేవరకు పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రీజియన్ ఇంచార్జ్ వెల్ది సుదర్శన్, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ పార్వతి రాజిరెడ్డి, భువన చంద్ర, శ్రీనివాస్ రెడ్డి, శ్రీరాంపూర్ వైస్ ప్రెసిడెంట్ అనిల్ రెడ్డి, సెక్రటరీ అశోక్, కేకే ఓసీపీ పిట్ సెక్రటరీ మౌనిక, నాయకులు పుల్లూరి మహేష్, దుర్గం రామ్ చందర్, రతన్ సింగ్, సంతోష్, ప్రదీప్, అశోక్, బెడ్డల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మధిర మున్సిపాలిటీని అభివృద్ధి చేసిన బిఆర్ఎస్ పార్టీకే ఓటు అడిగే హక్కు ఉంది

**-ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మధిర నియోజకవర్గం ఇంచార్జ్ లింగాల కమల్ రాజు...**

**మధిర జనవరి2(మనవార్త):** మడుపల్లిలో జరిగిన ముఖ్య కార్యకర్తలు సమావేశంలో రాబోయే మున్సిపల్ ఎన్నికలలో అనుసరించవలసిన వ్యూహం గురించి మడుపల్లి లోని మూడు వార్డులలో అత్యధిక మెజార్టీతో గెలుపొందుటకు నాయకులకు కార్యకర్తలకు దిశ నిర్దేశం చేసిన కమల్ రాజు నిని ఈ కార్యక్రమంలో లింగాల కమల్ రాజు, చిత్తూరు నాగేశ్వరరావు, అరిగే శ్రీనివాసరావు, బొగ్గుల భాస్కర్ రెడ్డి పుచ్చకాయల వెంకటనారాయణ, ఐలూరి ఉమా మహేశ్వర్ రెడ్డి, నీలశీ హనుమయ్య, డోకుపర్తి సత్యంబాబు, భోనగిరి నారాయణరావు, కపిలవాయి జగన్మోహన్రావు, ఆళ్ల నాగబాబు, పరిశ శ్రీనివాసరావు, చీదిరాల రాంబాబు, వేల్పుల శ్రీను, పారుపల్లి వీరభద్రరావు, కనకపూడి బుజ్జిబాబు, నంద్రు రాంబాబు, జల్లా ప్రవీణ్, మేడికొండ రాజారావు, గుండాల సర్వయ్య జల్లా కృష్ణారావు, చవల పుల్లయ్య, దేవా, మడుపల్లి లోని ఆయా వార్డుల ముఖ్య నాయకులు నాయకులు పాల్గొన్నారు



## మృతుల కుటుంబాలకు అండగాలి నిలుస్తున్న జనని ఫౌండేషన్ చైర్మన్ చింతపల్లి వెంకటయ్య



**కల్వకుర్తి జనవరి 2 మన వార్త ప్రతినిధి.** మాడుగుల మండలం కలకొండ గ్రామానికి చెందిన ఎలిమినేటి రాములు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఈరోజు మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న జనని ఫౌండేషన్ వ్యవస్థాపకులు చింతపల్లి వెంకటయ్య గౌడ్ మృతుని కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పి ఏలాంటి సాయం చేయడానికి అయినా నేనున్నాను అంటూ భరోసా కల్పించి తన జనని ఫౌండేషన్ తరపున అంత్యక్రియల నిమిత్తం 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కలకొండ గ్రామపంచాయతీ ఒకటో వార్డ్ మెంబర్ రాత్లావత్ రాంజీ, రెండవ అవార్డు మెంబర్ రాత్లావతు లక్ష్మణ్, బచ్చ మోని మల్లేష్ యాదవ్, నాయిని సత్యనారాయణ, పులి కరుణాకర్, బూరెల సుమన్ గౌడ్, నాయిని ఎల్లయ్య, డొంకి సాయిలు, కటిక ఈశ్వర్, బూరెల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## భీమేశ్వరాలయ భక్తుల కోసం వైద్య శిబిరం ప్రారంభం

**-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్ గరిమ అగర్వాల్ ఆదేశాలతో ఏర్పాట్లు...**

**-మహాశివరాత్రి, జాతర నేపథ్యంలో భక్తులకు అందుబాటులో వైద్య సేవలు....**

**వేములవాడ జనవరి 02 (మన వార్త)** దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ప్రస్తుతం సమ్మక్క-సారలమ్మ జాతర ప్రారంభం కావడంతో పాటు, త్వరలో రానున్న మహాశివరాత్రి జాతరను పురస్కరించుకుని ఆలయానికి భక్తుల రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ మరియు జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. జాతరల సమయంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తినా, తక్షణమే స్పందించి ప్రాథమిక చికిత్స అందించేలా ఇక్కడ వైద్య బృందాలు అందుబాటులో ఉండనున్నాయి. నిభక్తులకు ఎండదెబ్బ తగలకుండా ఓఆర్ఎస్ (ORS) ప్యాకెట్లు, అత్యవసర మందులతో పాటు నిరంతర వైద్య పర్యవేక్షణ ఉంటుందని అధికారులు తెలిపారు. భక్తుల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తూ ముందస్తుగా ఈ ఏర్పాట్లు చేసినందుకు స్థానికులు, భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భక్తులు తమకు ఏవైనా ఆరోగ్య ఇబ్బందులు ఎదురైనప్పుడు ఈ శిబిరాన్ని సందర్శించి వైద్య సేవలు పొందాలని సూచించారు.




## మట్టి రోడ్లను వెంటనే డాంబర్ రోడ్లుగా మార్చాలి: సిపిఎం పార్టీ డిమాండ్...



**బోయిన్పల్లి మండలం జనవరి 02 (మన వార్త)**బోయిన్ పల్లి మండలంలోని పలు గ్రామాల్లో దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న మట్టి రోడ్లను వెంటనే డాంబర్ రోడ్లుగా మార్చాలని సిపిఎం మండల కమిటీ డిమాండ్ చేసింది. ముఖ్యంగా అయ్యోరుపల్లి నుంచి స్తంభంపల్లికి, మరియు రామన్నపేట నుంచి స్తంభంపల్లి గ్రామానికి వెళ్లే మట్టి రోడ్లను వెంటనే అభివృద్ధి చేయాలని నాయకులు కోరారు. ఎఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు దాటినా, పాలకుల నిర్లక్ష్యం వల్ల గ్రామీణ ప్రాంత రోడ్లు నేటికీ అభివృద్ధికి నోచుకోకుండా పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత 40 ఏళ్లలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు నాయుడు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి, అలాగే తెలంగాణ రాష్ట్రం వచ్చాక కేసీఆర్.. ఇలా ముగ్గురు ముఖ్యమంత్రులు మారినా ఈ మట్టి రోడ్ల పరిస్థితి మాత్రం మారలేదని విమర్శించారు. నిప్రతి శాసనసభ బడ్జెట్ సమావేశాల్లో గ్రామీణ రోడ్ల కోసం వేల కోట్ల రూపాయలు కేటాయిస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, ఆ నిధులు ఎక్కడ ఖర్చు చేస్తున్నారో అర్థం కావడం లేదని, అదంతా కేవలం అంకెల గారడీగానే మిగిలిపోతుందని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించి గ్రామీణ ప్రాంత రైతాంగానికి, సామాన్య ప్రజలకు రవాణా ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ఈ విషయంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గారు ప్రత్యేక చొరవ తీసుకుని, మండలంలోని మట్టి రోడ్లను సాధ్యమైనంత త్వరగా డాంబర్ రోడ్లుగా మార్చాలని పత్రికా ముఖంగా విజ్ఞప్తి చేశారు. నిఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురిజాల శ్రీధర్, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు రామంచ అశోక్, మండల నాయకులు కుడుకల గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల పోరుబాట



**-జనవరి 4 నుండి నిరాహార దీక్షలు: ఏళ్ల పోచెట్టి...**

**-అల్వాల్‌లో జయశంకర్ సార్ ప్రాంగణం వేదికగా ఉద్యమకారుల దీక్షా శిబిరం...**

**-ఉద్యమకారుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడుదాం: ఎల్ల పోశెట్టి...**

**-వేములవాడలో తెలంగాణ ఉద్యమ కళాకారుల సన్నాహక సమావేశం...**

**వేములవాడ జనవరి 02 (మన వార్త)** వేములవాడ: తెలంగాణ ఉద్యమకారుల సమస్యల పరిష్కారం కోరుతూ ఈనెల 4వ తేదీ ఆదివారం నుండి హైదరాబాద్‌లోని అల్వాల్‌లో గల జయశంకర్ సార్ ప్రాంగణంలో రిలే నిరాహార దీక్షలు ప్రారంభించనున్నట్లు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ( టి యు ఎఫ్ ) కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి ఎల్ల పోశెట్టి వెల్లడించారు. శుక్రవారం వేములవాడలోని తెలంగాణ ఉద్యమ కళాకారుల ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, ఉద్యమకారులకు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నిఉద్యమకారుల ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈ దీక్షలు ప్రారంభమవుతాయని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ సాధనలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారుల పట్ల ప్రభుత్వం చూపిస్తున్న నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఈ పోరాటానికి పిలుపునిచ్చామన్నారు. ఈ దీక్షా శిబిరానికి వివిధ జిల్లాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కన్వీనర్లు, కో-కన్వీనర్లు తమ బాధ్యతగా హాజరై సంఘీభావాన్ని ప్రకటించాలని కోరారు. నినిముఖ్యంగా ఉద్యమ కళాకారులు, రచయితలు, కవులు, సాహితీవేత్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఈ నిరసనను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఉత్తర తెలంగాణ కళాకారుల విభాగం కో-ఆర్డినేటర్ బొడ్డు రాములు, గడ్డం సుధాకర్, వెన్నమల్ల వెంకటేష్ మరియు వివిధ జిల్లాల ఇన్చార్జిలు పాల్గొన్నారు.

## మడిపల్లిలో మహిళా చైతన్య సదస్సు



**జమ్మికుంట, జనవరి 02 :** జమ్మికుంట మండల పరిధిలోని, మడిపల్లి గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం రోజున మహిళలు, గర్భిణీలు మరియు బాలింతలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ తిరుమల ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సూపర్‌వైజర్ అపూర్వ మాట్లాడుతూ, సమాజంలో బాలికల పట్ల వివక్ష చూపడం తగదని, లింగ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. ఎవరైనా అబార్షన్ల కోసం ఒత్తిడి తెస్తే వెంటనే '1098' నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. గర్భిణీలు, బాలింతలు సరైన పోషకాహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను ఆమె వివరించారు. అనంతరం మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ ఇరుగంటి శైలజ మాట్లాడుతూ, మహిళల రక్షణ కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన డి.హెచ్.ఈ.డబ్ల్యు సేవలు, బాల్య వివాహ నిషేధ చట్టం, గృహహింస మరియు వరకట్న నిషేధ చట్టాల గురించి అవగాహన కల్పించారు. ప్రస్తుత కాలంలో సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తగా ఉండాలని, ఆపద సమయంలో ఉమెన్ హెల్ప్‌లైన్ 181, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, వృద్ధుల హెల్ప్‌లైన్ 14567, మరియు సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నంబర్ 1930లను సంప్రదించాలని కోరారు. మహిళలు ప్రభుత్వ పథకాలను అందిపుచ్చుకుని ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో, కిశోర బాలికలు, గర్భిణీలు, బాలింతలతో పాటు అంగన్‌వాడీ టీచర్లు బోగ కరుణ, తిరుపతమ్మ, కవిత, శారద తదితరులు పాల్గొన్నారు.

## పట్టణాన్ని కమ్మేసిన మంచు దుప్పటి..



**జమ్మికుంట, జనవరి 02( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట పట్టణాన్ని మంచు దుప్పటి కప్పేసి మరో ఊటీ, అరకు ,కాశ్మీర్ లాగా మారిపోయింది. శుక్రవారం ఉదయం దట్టమైన పొగ మంచు కమ్మేసింది. ఈ మంచు వల్ల తెల్లవారుజాము నుంచే పరిసరాలన్నీ కాశ్మీర్ లోయను తలపించాయి. రోడ్లు, చెట్లు, భవనాలు సైతం మంచు వల్ల కనుమరుగయ్యాయి. దట్టమైన పొగ మంచు కారణంగా రోడ్లు కనిపించని పరిస్థితి నెలకొంది. ఉదయం పది గంటలైనా పొగ మంచు తగ్గకపోవడంతో ప్రయాణికులు,వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడంతో వాహనాలను రోడ్డు పక్కనే నిలిపివేసారు. వాహనదారులు హెడ్ లైట్లు,ఇండికేటర్లు వేసుకుని నెమ్మదిగా వెళ్లారు. రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు తగ్గే అవకాశం ఉండటంతో వాహనదారులు ప్రయాణాల్లో జాగ్రత్తలు పాటించాలని అధికారులు కోరుతున్నారు.

## 'మన శంకరవరప్రసాద్ గారు' ట్రైలర్ డేట్ ఫిక్స్..




**హైదరాబాద్** మెగాస్టార్ చిరంజీవి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'మన శంకరవరప్రసాద్ గారు' సినిమా నుంచి కీలక అప్‌డేట్ వచ్చింది. ఈ చిత్ర ట్రైలర్‌ను జనవరి 4న విడుదల చేయనున్నట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను కూడా విడుదల చేయగా, సోషల్ మీడియాలో అది వేగంగా వైరల్ అవుతోంది.ని'సంక్రాంతికి వస్తున్నాం' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత దర్శకుడు అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రంలో చిరంజీవి సరసన నయనతార హీరోయిన్‌గా నటిస్తుండగా, విక్టరీ వెంకటేశ్ కీలక పాత్రలో కనిపించనున్నారు. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా, భావోద్వేగాలు, హాస్యం, సందేశాన్ని మేళవిస్తూ ఈ సినిమాను రూపొందిస్తున్నట్లు చిత్ర వర్గాలు చెబుతున్నాయి.నిసంక్రాంతి కానుకగా జనవరి 12, 2026న ఈ సినిమాను గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. ట్రైలర్ విడుదలతో సినిమాపై ఉన్న అంచనాలు మరింత పెరిగే అవకాశముందని అభిమానులు భావిస్తున్నారు. చిరంజీవిని పూర్తి స్థాయి వినోదాత్మక పాత్రలో చూడబోతున్నామని, ఈ సినిమా మరోసారి సంక్రాంతి బాక్సాఫీస్‌ను షేక్ చేయనుందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

## బాక్సాఫీస్ వద్ద 'ధురంధర్' సునామీ..




**లడఖ్** బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్ నటించిన భారీ యాక్షన్ థ్రిల్లర్ చిత్రం 'ధురంధర్' బాక్సాఫీస్ వద్ద సంచలనంగా మారింది. ఇప్పటికే వెయ్యి కోట్లకు పైగా వసూళ్లు సాధించిన ఈ చిత్రం ఇంకా థియేటర్లలో దూసుకుపోతూనే ఉంది. దేశవ్యాప్తంగా భారీ స్పందనతో పాటు అంతర్జాతీయ మార్కెట్లలోనూ అద్భుతమైన వసూళ్లు రాబడుతూ 2025లోనే అతిపెద్ద హిట్‌గా నిలిచింది.నిఈ నేపథ్యంలో 'ధురంధర్' చిత్రానికి లడఖ్ కేంద్రపాలిత ప్రాంత ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. లడఖ్‌లో ఈ సినిమాను పన్ను మినహాయింపుతో ప్రదర్శించనున్నట్లు ప్రకటించింది. లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్ కవీందర్ గుప్తా ఈ నిర్ణయాన్ని అధికారికంగా వెల్లడించారు. సినిమా షూటింగ్‌లో అధిక భాగం లడఖ్‌లోని సహజసిద్ధమైన లొకేషన్లలో జరగడంతో, ఆ ప్రాంత పర్యాటకానికి భారీ ప్రచారం లభిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. దీంతో లడఖ్‌ను భవిష్యత్తులో అంతర్జాతీయ సినిమా షూటింగ్ కేంద్రంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఈ పన్ను మినహాయింపు ఇచ్చినట్లు అధికారులు తెలిపారు.నిఇక ఈ చిత్రంలోని బలమైన దేశభక్తి నేపథ్యం కూడా ఈ నిర్ణయానికి ప్రధాన కారణంగా నిలిచింది. భారత గూఢచారి వ్యవస్థ, దేశ భద్రత, ఉగ్రవాద నెట్‌వర్క్‌లను ఛేదించే అంశాలతో తెరకెక్కిన కథ ప్రజల్లో బలమైన ప్రభావం చూపిందని లడఖ్ ప్రభుత్వం అభిప్రాయపడింది.నిడిసెంబర్ 5, 2025న విడుదలైన 'ధురంధర్'ను 'ఉరి' ఫేమ్ ఆదిత్య ధర్ తెరకెక్కించారు. రణ్‌వీర్ సింగ్‌తో పాటు ఆర్ మాధవన్, అక్షయ్ ఖన్నా, సంజయ్ దత్, అర్జున్ రాంపాల్ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రల్లో నటించారు. ఉత్కంఠభరిత కథనం, శక్తివంతమైన నటన, దేశభక్తి భావాలు ఈ చిత్రాన్ని ప్రేక్షకులకు మరింత దగ్గర చేశాయి. ఫలితంగా 'ధురంధర్' కేవలం సినిమా మాత్రమే కాకుండా, ఒక బాక్సాఫీస్ సునామీగా మారిందని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి.

## కేకేఆర్ కొనుగోలు చేసిన ముస్తాఫిజుర్‌పై రగడ




**న్యూఢిల్లీ** ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 సీజన్‌లో బంగ్లాదేశ్ ఆటగాళ్ల ప్రాతినిధ్యంపై చెలరేగిన వివాదంపై భారత క్రికెట్ నియంత్రణ మండలి స్పందించింది. బంగ్లాదేశ్ ఆటగాళ్లను లీగ్‌లో ఆడనివ్వకూడదని కేంద్ర ప్రభుత్వం నుంచి తమకు ఎలాంటి ఆదేశాలు రాలేదని బీసీసీఐ వర్గాలు స్పష్టం చేశాయి. ఈ అంశంపై ప్రస్తుతానికి మరిన్ని వ్యాఖ్యలు చేయలేమని తెలిపాయి.నిఇటీవల జరిగిన ఐపీఎల్ మినీ వేలంలో బంగ్లాదేశ్ ఫాస్ట్ బౌలర్ ముస్తాఫిజుర్ రెహ్మాన్‌ను కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు భారీ మొత్తానికి కొనుగోలు చేసింది. దీంతో ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక ధర పలికిన బంగ్లాదేశ్ ఆటగాడిగా అతడు నిలిచాడు. అయితే బంగ్లాదేశ్‌లో మతపరమైన మైనారిటీలపై జరుగుతున్న హింసాత్మక ఘటనల నేపథ్యంలో అతడిని తీసుకోవడంపై కొందరు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో క్రీడారంగంలోకి రాజకీయాలు వస్తున్నాయన్న చర్చ మొదలైంది.నిఈ విషయంపై స్పందించిన బీసీసీఐకి చెందిన ఓ అధికారి, ఇది తమ పరిధిలోని అంశం కాదని, ప్రభుత్వ స్థాయి ఆదేశాలు లేనంతవరకు ఆటగాళ్ల ప్రాతినిధ్యంపై ఆంక్షలు విధించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. అంతర్జాతీయ క్రికెట్ నిబంధనల ప్రకారమే ఐపీఎల్‌లో విదేశీ ఆటగాళ్ల ఎంపిక జరుగుతుందని తెలిపారు.నిఈ వివాదంలో పలువురు ఆధ్యాత్మిక, రాజకీయ నేతలు కూడా తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. పొరుగు దేశంలో జరుగుతున్న ఘటనల నేపథ్యంలో బంగ్లా ఆటగాడిని ఎంపిక చేయడం సరైంది కాదని కొందరు విమర్శించగా, మరికొందరు మాత్రం క్రీడలను రాజకీయాలకు దూరంగా ఉంచాలని సూచించారు. క్రీడారంగం దేశాల మధ్య స్నేహానికి వేదిక కావాలని వారు అభిప్రాయపడ్డారు.నిగతంలో ముస్తాఫిజుర్ భారత లీగ్‌లో పలు జట్లకు ప్రాతినిధ్యం వహించిన విషయం తెలిసిందే. తాజా వివాదంతో అతడి ఐపీఎల్ ప్రయాణంపై ఆసక్తి మరింత పెరిగింది.

## ఐసీసీ గూబ గుయ్‌మనేలా అశ్విన్ వార్నింగ్..




**చెన్నై** భారత్, శ్రీలంక వేదికలుగా వచ్చే నెలలో ప్రారంభం కానున్న ప్రపంచ టీ20 క్రికెట్ టోర్నీపై టీమిండియా వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అంతర్జాతీయ క్రికెట్ మండలి రూపొందించిన షెడ్యూల్, టోర్నమెంట్ ఫార్మాట్‌పై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ, ఈసారి ప్రపంచ కప్‌ను చూడటానికి ప్రేక్షకులు ఆసక్తి చూపకపోవచ్చని ఆయన స్పష్టం చేశారు.నిఫిబ్రవరి 7 నుంచి ప్రారంభం కానున్న ఈ మెగా టోర్నీలో మొత్తం 20 జట్లు పాల్గొంటుండగా, వాటిని ఐదు గ్రూపులుగా విభజించారు. భారత్ ఉన్న గ్రూప్‌లో పాకిస్థాన్ మినహా మిగిలిన జట్లు అమెరికా, నమీబియా, నెదర్లాండ్స్ వంటి చిన్న జట్లు కావడంపై అశ్విన్ మండిపడ్డారు. భారత్అమెరికా, భారత్నమీబియా వంటి ఏకపక్ష మ్యాచ్‌లు అభిమానులను టోర్నమెంట్‌కు దూరం చేస్తాయని, సూపర్ దశకు వచ్చేసరికి ప్రేక్షకులు విసుగు చెందుతారని ఆయన అభిప్రాయపడ్డారు.నితన చిన్నతనంలో ప్రపంచ కప్ అంటే ఉన్న ఉత్సాహం ఇప్పుడు కనిపించడం లేదని అశ్విన్ ఆవేదన వ్యక్తం చేశారు. అప్పట్లో నాలుగేళ్లకు ఒకసారి జరిగే ప్రపంచ కప్ ఎంతో ప్రత్యేకంగా ఉండేదని, ఇప్పుడు తరచూ టోర్నీలు రావడంతో వాటి విలువ తగ్గిపోయిందని అన్నారు. మొదటినుంచే బలమైన జట్ల మధ్య కీలక మ్యాచ్‌లు ఉంటే టోర్నీకి హైప్ పెరిగేదని, ప్రస్తుత ఫార్మాట్‌లో అది కనిపించడం లేదని వ్యాఖ్యానించారు.నికేవలం టీ20 ఫార్మాట్ మాత్రమే కాదు, వన్డే క్రికెట్ భవిష్యత్తుపై కూడా అశ్విన్ ఆందోళన వ్యక్తం చేశారు. రెండు వేల ఇరవై ఏడు ప్రపంచ వన్డే టోర్నీ తర్వాత ఈ ఫార్మాట్ కనుమరుగయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అభిమానులు ఎక్కువగా టీ20ల వైపు మొగ్గు చూపుతున్నారని, టెస్టులకు కొంత మద్దతు ఉన్నప్పటికీ వన్డే క్రికెట్ పరిస్థితి మాత్రం ఆందోళనకరంగా మారిందని తెలిపారు. అంతర్జాతీయ క్రికెట్ మండలి ఇప్పటికైనా పునరాలోచించకపోతే వన్డే క్రికెట్ తన అస్తిత్వాన్నే కోల్పోయే పరిస్థితి వస్తుందని అశ్విన్ హెచ్చరికలు చేశారు.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com